ANDHRA JYOTI, Vijayawada Regd No. H 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 9 : సంచిక 113 విజయవాడ అక్టోబరు 25, 1968 శుక్రవారం 6 పేజీలు 12 పైసలు

File Copy
Department of Information and Public Relations, Govt. of A.P.
Telephone 4343

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు. పై.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో.బా.నెం. 334 విజయవాడ-2.



గుంటూరు, నెల్లూరు, కృష్ణా జిల్లాలకు తుపాను ప్రమాదం

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఒంగోలు సమీపంలో తీరాన్ని తాకవచ్చునట

మద్రాసు అక్టోబర్ 24—

బంగాళాఖాతంలో ఏర్పడిన తుపాను ఈ రాత్రి ఒంగోలు, నెల్లూరుల మధ్య తీరాన్ని తాకవచ్చు.

దీని ప్రభావం క్రింద నెల్లూరు, గుంటూరు, కృష్ణా జిల్లాలలో రానున్న 48 గంటలలో పెనుగాలులతోపాటు కుంభవృష్టి పడవచ్చు.

మీనంబాకం వాతావరణ పరిశోధన కార్యాలయంవారు విడుదలచేసిన ప్రత్యేక ప్రకటనలో ఈ తుపాను తీరాన్ని దాటినప్పుడు నెల్లూరు, గుంటూరు, కృష్ణా జిల్లాల సముద్రతీరప్రాంతాలలో పెద్దఅలలు రాగలవని, పల్లపుప్రాంతాలు జలమయం కాగలవని తెలియచేశారు.

బంగాళాఖాతంలో ఏర్పడిన తుపాను నేటి ఉదయం 8-30 గంటలకు మద్రాసుకు తూర్పు, ఆగ్నేయదిశగా రెండు వందల కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైవున్నది.

అది ఉత్తర, వాయవ్య దిశగా వయనించి ఈ రాత్రి ఒంగోలు, నెల్లూరు మధ్య తీరాన్ని తాకవచ్చు. దీని ప్రభావం క్రింద రానున్న ఒకటి, రెండురోజులలో నెల్లూరు, గుంటూరు, కృష్ణా, పశ్చిమ, తూర్పుగోదావరి జిల్లాలలో గంటకు వంద కిలోమీటర్లకు మించిన వేగంతో పెనుగాలులతోపాటు కుంభవృష్టి పడవచ్చు.

ఆ జిల్లాలలో సముద్రతీరం అల్లకల్లోలంగా వుంటుంది.

శ్రీకాకుళం, విశాఖపట్నం, తెలంగాణా జిల్లాలలో కూడా చెదురుమదురుగా భారీ వర్షాలు పడవచ్చు.

శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో సముద్ర తీరప్రాంతంలో కూడా సముద్రం అల్లకల్లోలంగా వుంటుంది.

మొన్న అక్టోబర్ 21 వ తేదీన ఆజాద్ హింద్ ఫౌజ్ రజతోత్సవాల సందర్భంలో ప్రచురించిన ప్రత్యేక తపాలా బిళ్ళల ఆల్బంతో ప్రధాని ఇందిరా గాంధి

ఒకటి, రెండు రోజులలో కోస్తాప్రాంతంలో పెద్దగాలులతో పాటు కుంభవృష్టి పడగలదట

'కవిగారు దిగులుగా వున్నారేమిటి?

దిగులుకాక మరేమిటండీ? నేను లవ్‌సీను కోసం రాసిన పాటకాస్తా మీరు అన్నాచెల్లెళ్ల మీదపెట్టి ఎక్కిరు తీశారు!"

కేరళలో బియ్యం రేషన్ హెచ్చింపు

తిరువేంద్రం, అక్టోబర్ 24— కేరళ ప్రభుత్వం అక్టోబర్ 27 నుంచి ప్రతివయోజనుడికి రోజుకు ఇచ్చే రేషన్‌ను 80 గ్రాముల నుంచి 120 గ్రాములకు పెంచడానికి నిశ్చయించినట్టు నేడిక్కడ అధికారపూర్వకంగా ప్రకటించారు.

తిండిగింజల నిల్వలు తగ్గిపోయిన కారణంగా సెప్టెంబర్ 29 వ తేదీన బియ్యం రేషన్‌ను 160 గ్రాముల నుంచి 80 గ్రాములకు తగ్గించారు.

చెక్‌కు రష్యా నుంచి ఆహారధాన్యాల సప్లయి

ప్రాగ్, అక్టోబర్ 24— చెకోస్లొవాకియాకు 16 లక్షల ను॥ ఆహార ధాన్యాలను సరఫరా చేయడానికి సంప్రదించిన ఒక ఒప్పందంపై సోవియెట్ యూనియన్, చెకోస్లొవాకియాలు సంతకాలు చేసినవి.

మాస్కోలో కుదిరిన ఈ ఒప్పందం ప్రకారం వాగ్లు లక్షల టన్నుల ఆహారధాన్యాలను ఈ ఏడాది లోపుగా చెకోస్లొవాకియాకు అందజేస్తారు.

అగ్రరాజ్యాల మధ్య రాకెట్ల పోటీకి స్వస్తి

రష్యాతో చర్చలకు సిద్ధమేనని అమెరికా పునరుద్ఘాటన

వాషింగ్టన్, అక్టోబర్ 24— అమెరికా, రష్యాల మధ్య రాకెట్ల పోటీకి స్వస్తిచెప్పడానికి ఒక ఎత్తుకాన్ని రూపొందించే నిమిత్తం రష్యాతో చర్చలు జరపడానికి తాము ఇప్పటికీ సిద్ధంగా వున్నట్టు అమెరికా విదేశాంగ శాఖ విన్న ప్రకటించింది.

ఈ సంభాషణలు అభినందనీయమని అమెరికా ఇప్పటికీ భావిస్తున్నదని, అయితే ఈ సమావేశంలో ఏ స్థాయిలో జరగాలన్న విషయంలోగాని, తేదీ, స్థలాల విషయంలోగాని ఎట్టి నిర్ణయం జరగలేదని విదేశాంగ శాఖ ప్రతినిధి పేర్కొన్నారు.

చెకోస్లొవాకియాలో రష్యా తోక్యం చేసుకున్నందువల్ల రెండు అగ్ర రాజ్యాలమధ్య ఉద్రిక్తత పెరిగినప్పటికీ రాకెట్ల పోటీకి స్వస్తిచెప్పే విషయమై చర్చలకు తాము సిద్ధమేనని విరాయుధీకరణ సంభాషణలలో అమెరికా ప్రతినిధి విలియమ్ ఫాస్టర్ గత వారాంతంలో చెప్పారు.

డాక్టర్ల ప్రయివేట్ ప్రాక్టీసుపై నిషేధం

అయితే, బంధువులకు, స్నేహితులకు ఉచితంగా సలహా లివ్వడానికి అవకాశం

పత్రికా గోష్ఠిలో వైద్య, ఆరోగ్య శాఖ డైరెక్టర్ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 24—

ప్రభుత్వ డాక్టర్ల ప్రయివేట్ ప్రాక్టీసుపై నిషేధం నవంబర్ ఒకటవ తేదీ నుంచి అమలులోకి వచ్చినప్పటికీ, తమ బంధువులకు స్నేహితులకు ఉచితంగా ప్రయివేటుగా సలహాల నివ్వకుండా ప్రభుత్వ డాక్టర్లను నిషేధించడం జరగదు

వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ బి. భూషణరావు నేటి ఉదయం పత్రికా గోష్ఠిలో ఈ విషయాన్ని వెల్లడించారు.

అయితే సలహాలు ఉచితంగా ఎవరికి ఇవ్వదలచుకున్నారో ఆ స్నేహితులు, బంధువుల పేర్లు కలిగిన జాబితాను డాక్టర్లు ముందుగా ప్రభుత్వానికి సమర్పించవలసి వుంటుందని డాక్టర్ భూషణరావు తెలియజేశారు.

రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలకు అనుబంధంగా వున్న అన్ని ఆసుపత్రులలో నవంబర్ ఒకటవ తేదీ నుంచి మామూలుగా ఉదయం వుండే అవుట్‌పేషంట్ విభాగానికి అదనంగా ప్రతిరోజు సాయంత్రం నాలుగు నుంచి ఆరుగంటలవరకు అవుట్‌పేషంట్ సర్వీసు ప్రజల సౌకర్యార్థం వుండగలదని డాక్టర్ భూషణ్‌రావు చెప్పారు.

పేయింగ్ క్లినిక్స్‌లో అధిక సంఖ్యలో ప్రయివేట్‌గా సలహాలను కొద్దిమంది డాక్టర్లు మాత్రమే ఇచ్చే అవకాశం వున్న దృష్ట్యా పాతకేసులతోపాటు, కొత్తకేసుల సంఖ్యపై కూడా కొన్ని ఆంక్షలను ప్రభుత్వం విధించింది.

పేయింగ్ క్లినిక్స్‌లో తమకు ఇష్టం వచ్చిన డాక్టరుతో చికిత్స పొందే సౌకర్యాన్ని రోగులకు కల్పిస్తారు. నిర్దిష్టమైన ఒక డాక్టర్ తనకు చికిత్సచేయాలని కోరే రోగులకు అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుంది.

నిర్దిష్టమైన రోజున నిర్దిష్టమైన డాక్టర్ వద్దకు వెళ్ళి సలహా పొందాలన్న తమ అభిమతాన్ని గురించి రోగులు ఆసుపత్రి ఆర్.ఎమ్.ఓకు టెలిఫోన్ ద్వారా తెలియజేయవచ్చు. లేదా ఉత్తరం వ్రాయవచ్చు.

నగరంలో కొలి దశలో తొమ్మిది పేయింగ్ క్లినిక్స్‌ను నెలకొల్పడం జరుగుతున్నది తెలంగాణా ప్రాంతంలో అయిదు రాయలసీమలోనూ ఆంధ్రప్రాంతంలో 12 పేయింగ్ క్లినిక్స్‌ను నెలకొల్పుతున్నారు

వీటిని అదనంగా ప్రతి జిల్లా కేంద్రం ఆసుపత్రిలోను, రాష్ట్రంలోని 292 తాలూకా కేంద్రం ఆసుపత్రులలోను ఒక్కొక్కటి చొప్పున పేయింగ్ క్లినిక్స్‌ను ఏర్పాటు చేస్తారు.

తాత్కాలిక అందనాల ప్రకారం, డాక్టర్లను నష్టపరిహారం చెల్లింపుకు సాలీనా 60 లక్షలు ప్రభుత్వానికి వ్యయమౌతుంది.

రక్షణ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ మాస్కో పయనం

న్యూఢిల్లీ, అక్టోబర్ 24— సోవియెట్ యూనియన్‌లో అధికారికాత్యా ఏడు రోజులు పర్యటించడానికి రక్షణ మంత్రి శ్రీ స్వర్ణ సింగ్ నేటి ఉదయం ఇక్కడనుంచి బయలుదేరి మాస్కో వెళ్ళారు.

ఆయనతోపాటు లెఫ్టినెంట్ జనరల్ జి. బి. చేవూర్, ఎయిర్‌మార్షల్ రాజారామ్ రక్షణశాఖ అదనపు కార్యదర్శి డి. ఆర్. కోహ్లి, సహాయ కార్యదర్శి కాకర్‌లు కూడా వెళ్ళారు.

ప్రస్తుతం ఫ్రాన్సులో వున్న రియర్ అడ్మిరల్ ఎస్. కృష్ణన్ కూడా మాస్కో వెడతారు.

రక్షణ మంత్రి, ఆయన బృందానికి విమానాశ్రయంలో జనరల్ కుమారమంగళం, ఎయిర్‌మార్షల్ అర్జున్ సింగ్, సోవియెట్ దౌత్య కార్యాలయం సీనియర్ ఉద్యోగులు వీడ్కోలు చెప్పారు.

రక్షణ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ అక్కడ వుండగా రక్షణ సంస్థలను సందర్శించి ఇండియా రక్షణ అవసరాలకు సంబంధించిన విషయాలను గురించి చర్చిస్తారు

ఆయన సోవియెట్ ప్రధాని కోసిగిన్‌ను కలుసుకొనవచ్చు సోవియెట్ యూనియన్

రాష్ట్రంలో ఎన్.జి.ఓ.ల సత్యాగ్రహం ప్రారంభం

హైదరాబాద్‌లో సెక్రటేరియెట్ వద్ద శ్రీ శ్రీరాములు జట్టు చే నిరాహార దీక్ష

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 24—

ఆంధ్రప్రదేశ్ ఎన్.జి.ఓ.ల అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములుతో సహా పది మంది ప్రతినిధులు నేటి ఉదయం ఇక్కడ సెక్రటేరియెట్ వద్ద 24 గంటల నిరాహారదీక్ష ప్రారంభించారు.

రిటెంచిమెంట్, దమనసీతి, అధికధరలు, కష్ట సాధింపు చర్యలపట్ల నిరసనగా ఈ సత్యాగ్రహం ప్రారంభమైంది. ఇది మూడు రోజులు కొనసాగుతుంది. ప్రతి 24 గంటలకు ఒక కొత్తజట్టు నిరాహారదీక్షను ప్రారంభిస్తుంది.

రాష్ట్రమంతటా అన్ని కేంద్రాలలోను ఈ నిరాహారదీక్షలు జరుగుతున్నాయి.

జిల్లా కలెక్టర్ల ఆఫీసులవద్ద, ఇతర కార్యాలయాలవద్ద నిరాహారదీక్షను ప్రారంభించినట్టు వివిధ కేంద్రాలనుంచి తమకు తంతి ద్వారా సమాచారం అందిందని ఎన్.జి.ఓ.ల అసోసియేషన్ కార్యదర్శి శ్రీ సత్యనారాయణరావు తెలియజేశారు.

సెక్రటేరియెట్ ఎదుటగా ఏర్పాటు చేసిన ప్రత్యేకమైన పందిరిలో సత్యాగ్రహం ప్రారంభమైంది ఇండిపెండెంట్ శాసనసభ్యుడు శ్రీ సి. వి. కె. రావు నేటి ఉదయం ఈ ఉద్యమాన్ని ప్రారంభించారు. పెక్కుమంది ఉద్యోగులు వివిధ కార్మిక సంఘాల నాయకులు సభకు హాజరైనారు.

ఎన్.జి.ఓలు తమ న్యాయమైన కోర్కెలను సాధించడానికి జరుపుతున్న పోరాటానికి ప్రజాస్వామ్యవాదులైన శాసన సభ్యులందరి అండదండలు లభించగలవని శ్రీ రావు హామీనిచ్చారు.

జనసంఘం లెజిస్లేటర్ శ్రీ వి. రామారావు, ఉపాధ్యాయ ప్రతినిధి శ్రీ వి. వి. రాఘవాచారి, ట్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీ అమల్ కృష్ణ కూడా మాట్లాడారు.

శ్రీ ఎ. శ్రీరాములు ఈ సందర్భంలో ప్రసంగిస్తూ తమ కోర్కెలను ప్రభుత్వం ఆమోదించే వరకు ఉద్యోగులు పోరాటాన్ని కొనసాగిందగలరని ప్రకటించారు.

ఎన్.జి.ఓ.ల ముఖ్యమైన కోర్కెలు ఇవి: రిట్రెంచి చేసిన వారిని పునర్నియమించాలి. శ్రీ ఎ. శ్రీరాములు రెవ్యూచేయన్ కాలపరిమితిని పొడిగించాలి. అసోసియేషన్ కార్యకర్తల బదిలీ ఉత్తరువులను రద్దు చేయాలి. అరు రూపాయల మేరకు బస్సు ప్యాస్ కన్సెషన్ ఇచ్చే పద్ధతిని పునరుద్ధరించాలి. అసోసియేషన్ కార్యకర్తల నడవడికపై రహస్యపు పైళ్ళలో వ్యతిరేకంగా రిపోర్టులను వ్రాయాలని పంపిన ఆదేశాలను రద్దుచేయాలి.

విజయవాడలో సబ్-కలెక్టర్ కార్యాలయం వద్ద దీక్ష

విజయవాడ అక్టోబర్ 24— ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం శాఖలో ఆదేశాను సారం నేటి ఉదయం ఎనిమిది గంటల నుంచి పశ్చిమ కృష్ణాజిల్లా ప్రభుత్వోద్యోగులు స్థానిక సబ్-కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరాహారదీక్ష ప్రారంభించారు.

రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు శ్రీ బి.వి. రామకృష్ణరావు మాజీ శాసనమండలిసభ్యులు శ్రీ పి. శ్రీరామమూర్తి నాయకత్వాన ఎన్నో వందమంది తమకోర్కెల సాధనకోసం నిరాహారదీక్షలు కొనసాగిస్తున్నారు.

నిరాహారదీక్ష దశల వారీగా 26 వ తేదీ వరకు జరుపనున్నారు.

స్త్రీ వయోజన విద్య ప్రాధాన్యత

రాష్ట్రపతి సందేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 24— భారత దేశంలో ప్రజాస్వామ్యాన్ని జయప్రదం చేయడంలో, అజ్ఞానంలోను మూఢ నమ్మకాలలోను మునిగివున్న స్త్రీలకు తమ పాత్రను సరిగా నిర్వర్తించడానికిగాను గ్రామీణ ప్రాంతాలలో వయోజన విద్యను పెంపుదల చేయవలసిన అవసరాన్ని గురించి రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ తన సందేశంలో పొక్కి చెప్పారు.

భారతీయ వయోజన విద్యా సంఘం అధ్యర్థనను, "మారుతున్న సమాజానికను గుణంగా స్త్రీ వయోజన విద్య" అన్న అంశంపై ఏర్పాటు చేసిన గోష్ఠికి పంపించిన సందేశంలో రాష్ట్రపతిపై విధంగా చెప్పారు. ఆ గోష్ఠి ఇక్కడ అక్టోబరు 27 వ తేదీన ప్రారంభమౌతుంది.

స్త్రీలు తమ పాత్రను సరిగా నిర్వహించకపోతే భారతదేశంలో ప్రజాస్వామ్యం జయప్రదం కాదని, అందువలన విజ్ఞాన వంతులని పౌరులుగా వారిని తీయాడు చేయవలసి వుందని రాష్ట్రపతి తన సందేశంలో తెలియజేశారు.

ఈ బృహత్తర బాధ్యతను ప్రభుత్వం లేక మునిసిపాలిటీలు మాత్రమే నిర్వహించలేవని, భారతీయ వయోజన విద్యాసంస్థ వంటి సంస్థలు ప్రజలను సమీకరించే కృషి పాత్రనాని అయన తమ సందేశంలో చెప్పారు.

బెంగాల్‌లో వరదలవల్ల నష్టపడిన ప్రాంతాలు: ప్రధాని పరిశీలన

కలకత్తా, అక్టోబర్ 24—

ఉత్తర బెంగాల్‌లో వరదలకు గురైన ప్రాంతాలను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు విమానంలో ప్రయాణించి పరిశీలించారు.

వరదలవల్ల తీవ్ర నష్టానికి గురైన బొంబాయి నుంచి విమానంలో ఇక్కడకు డార్జిలింగ్, జల్పాయిగురి జిల్లాలను ఆమె వచ్చారు.

పశ్చిమ బెంగాల్ గవర్నర్ శ్రీ ధర్మవీర వరదబాధిత ప్రాంతాలను పరిశీలనలో భాగంగా ప్రధాని ఇక్కడకు వచ్చారు.

ప్రధాని మెక్లీగంజ్ ఆగమనం

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేటి మధ్యాహ్నం కూచ్‌బీహార్ జిల్లాలో మెక్లీగంజ్ పట్టణానికి హెలికాప్టర్‌లో వచ్చారు.

ఉత్తర బెంగాల్‌లో వరదబాధిత ప్రాంతాల పరిశీలనలో భాగంగా ప్రధాని ఇక్కడకు వచ్చారు.

సిలిగురి రాక

సిలిగురి, అక్టోబర్ 24— ఉత్తర బెంగాల్‌లో ఇటీవలవరదలకు గురైనజల్పాయిగురి కూచ్ బీహార్ డార్జిలింగ్ జిల్లాలలో ఒకరోజుపాటు ఎర్పాటు చేసినిమిత్తం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేటి ఉదయం

ప్రత్యేక విమానం బాగ్‌డోగ్రా విమానాశ్రయంలో ఉదయం 10-20 గంటలకు దిగింది.

బొంబాయి నుంచి పయనం

బొంబాయి, అక్టోబర్ 24— బెంగాల్‌లో వరదబాధిత ప్రాంతాలలో పర్యటన నిమిత్తం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి

(మిగతా 4 వ పేజీ లో)

నేడే ప్రారంభం!

అప్సర — రాజమండ్రి

శ్రీ వెంకటేశ్వర్ — గుడివాడ

మధ్యప్రదేశ్ మంత్రివర్గ సంక్షోభం

శ్రీ బాజ్‌పాయ్‌తో శ్రీ జి. ఎన్. సింగ్ చర్చలు

అన్ని స్థాయిలలోను అవినీతి నిర్మూలనకు కృషి జరగాలని జనసంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబరు 24—

సంయుక్త విధాయక్‌దళ్ నుంచి వెళ్ళిపోతామని జనసంఘం బెదిరించడం మూలంగా ఏర్పడిన మధ్యప్రదేశ్ మంత్రివర్గ సంక్షోభం తొలగించడానికి నేడిక్కడ చర్చలు ప్రారంభమైనాయి.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జి. ఎన్. సింగ్, జనసంఘం నాయకుడు శ్రీ అటల్ బిహారీ బాజ్‌పాయ్‌ని కలుసుకొని ముప్పయి నిమిషాలకు పైగా సంభాషణలు జరిపారు.

ఆ తరువాత, శ్రీ బ్రిజిలాల్ వర్మ, శ్రీ ఎస్. పి. దాస్ ప్రభృతులతో కలసి ఆయన ఎస్. ఎస్. ఏ. నాయకుడు శ్రీ ఎన్. ఎం. జోషీని కలుసుకున్నారు.

శ్రీ బాజ్‌పాయ్‌ని కలుసుకున్నప్పుడు రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు తాము తీసుకున్న చర్యలను గురించి శ్రీ సింగ్ వివరించినట్టు తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి తీసుకున్న చర్యలతో తమ పార్టీ సంతృప్తిచెందలేదని శ్రీ బాజ్‌పాయ్ శ్రీ సింగ్‌కు తెలియజేసినట్టు తెలుస్తున్నది దళ్‌పట్ల ప్రజలలో మరింత సద్భావం కలిగేటట్టు ఇంకా చేయవలసి వుందని అది చేసేంతవరకు ముఖ్యమంత్రిని బలపరుస్తున్నది. అన్ని స్థాయిలలోను అవినీతిని రూపుమాపాలనే కోర్కె దళ్‌కు వుండాలని కూడాఆయన నొక్కిచెప్పినట్టుతెలుస్తున్నది.

ముఖ్యమంత్రి తీసుకోవాలని తమ పార్టీ కోరుతున్న చర్యలను గురించి శ్రీ బాజ్‌పాయ్ సూచనప్రాయంగా తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి అధ్యక్షులైన శ్రీ ఎస్. ఎం. జోషీ, గత మాసంలో కేంద్రోద్యోగుల సమ్మె సందర్భంగాపెట్టిన కేసులన్నింటిని ఉపసంహరించాలని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలుస్తున్నది.

శ్రీ సింగ్, శ్రీ బాజ్‌పాయ్, శ్రీ ఎస్. ఎం. జోషీ గ్వాలియర్ రాజమాత నేటి సాయంత్రం ఇక్కడ కలుసుకొనదోతున్నారు

జనసంఘం పార్టీ కేంద్ర పార్లమెంటరీ బోర్డు సమావేశం నేటి ఉదయం ఇక్కడ

నేడే చూడండి!

1968 అక్టోబర్ 25 శుక్రవారం
శ్రీ కీలకనామ సంవత్సర
కార్తీక శుద్ధ చవితి
తిథి: సా॥ 2.23 జ్యేష్ఠ: రా॥ 7.56
వర్జ్యం రా॥ 3.15 నుంచి 4.39 వరకు

1968 అక్టోబర్ 26 శనివారం
శ్రీ కీలకనామ సంవత్సర
కార్తీక శుద్ధ పంచమి
పంచమి ఉ॥ 11.21 మూల. సా॥ 5.53
వర్జ్యం: సా॥ 4.29 నుంచి 5.53 వరకు
రా॥ 2.50 ,, 4.20 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

ముల్కీ నిబంధనలు

తెలంగాణా ప్రజల ప్రయోజనాల రక్షణకోసం ఉద్దేశించిన ముల్కీ నిబంధనలను మరొక అయిదేళ్లపాటు పొడిగించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది ఆంధ్రప్రదేశ్ ఏర్పడి పన్నెండేళ్లయిన తర్వాత కూడా ఇట్టి నిబంధనల అవసరం వుండడం శోచనీయమే. ఈ పాటికి ఆంధ్రప్రాంతం, తెలంగాణా ప్రాంతం అనే ప్రాంతీయ విభేదాలు సమసిపోయి వుండవలసింది. కాని, అవి ఇంకా కొనసాగుతున్నవనడానికి మొన్న రాష్ట్ర ప్రభుత్వం చేయవలసి వచ్చిన నిర్ణయమే నిదర్శనం

ఈ ముల్కీ నిబంధనలు పార్లమెంటు చట్టాన్ని అనుసరించి 1959లో అమలుకు వచ్చాయి. అవి అయిదేళ్ళపాటు వుండాలని మొదటి నిర్ణయం. కాని, 1964 లో, వాటిని మరొక అయిదేళ్ళపాటు పొడిగించారు ఈ పొడిగింపు 1969 మార్చితో ముగియవలసివుంది

అయితే, తెలంగాణా ప్రజలు వాటిని మరి కొంత కాలం పొడిగించాలని కోరారు. అందు చేత వాటిని మరొక అయిదేళ్ళపాటు "అంతిమ పర్యాయం"గా పొడిగించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది. రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తున్నట్టు ఈ సారి పొడిగింపే అంతిమ పర్యాయం కాగలదని ఆంధ్రప్రదేశ్ ప్రజలు కోరుకోవాలి

తెలంగాణా ప్రజలు తమకు ప్రత్యేక రక్షణలు ఇక అవసరం లేదని భావించివుంటే ఎంతైనా సంతోషించదగిందిగా వుండేది కాని, దురదృష్టవశాత్తు అలా జరగలేదు వారి మనస్సులలో ఇంకా కొన్ని అనుమానాలు, అపోహలు మిగిలివున్నాయనే దీన్నిబట్టి భావించవలసివస్తున్నది. వారి అనుమానాలకు, అపోహలకు కొన్ని సహేతుకమైన ఆధారాలు వుండే వుండాలని కూడా భావించవలసి వస్తున్నది. ఆంధ్రప్రాంతం కంటె తెలంగాణా ప్రాంతం ఆర్థికంగానేమి, విద్యా వ్యాప్తి మొదలైన ఇతర విషయాలలోనేమి వెనుకబడిన ప్రాంతమనడంలో సందేహం లేదు. దాని అభివృద్ధికి కృషి జరుగుతున్న మాట నిజమే. కాని, జరగవలసినంతగా ఇట్టి కృషి జరగడం లేదని, రాష్ట్ర నాయకత్వం ఎక్కువగా ఆంధ్రప్రాంతంవారి చేతిలో వున్నదని, ఈ కారణాన తమను చిన్న చూపు చూస్తూ, తమ అవసరాలపట్ల అశ్రద్ధ వహించడం జరుగుతున్నదని తెలంగాణా ప్రజలలో కొన్ని అనుమానాలు వున్నాయి. ఉద్యోగాల విషయంలో తమకు జరగవలసిన పూర్తి న్యాయం జరిగడంలేదని కూడా ఇటీవల బహిరంగంగా వారు తీవ్రమైన అసంతృప్తిని వెల్లడించడం జరిగింది. ఈ అసంతృప్తిని తొలగించగల సమర్థమైన నాయకత్వం మన రాష్ట్రానికి కొరవడడం దురదృష్టకరం

తమ ప్రాంతానికి చెందిన వారొకరైనా ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి కాలేదన్న అసంతృప్తి కూడా తెలంగాణావారికి వుండడం సహజమే ఆంధ్రప్రదేశ్ అవతరించినప్పుడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి కాగా, ఉప ముఖ్యమంత్రిగా శ్రీ కె వి రంగారెడ్డి నియమితులయ్యారు. ఆ సంప్రదాయాన్ని కొనసాగించినా బాగుండేది. అదీ జరిగలేదు. ప్రస్తుతం కనీసం ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షపదవి అయినా తమ ప్రాంతానికి రాకపోవడం తెలంగాణావారికి మరొక అసంతృప్తి కారణమై వుండవచ్చు.

ఏమైనా, తెలంగాణా ప్రజల అనుమానాలు, అసంతృప్తులు పూర్తిగా ఆధారరహితాలని కొట్టివేయడానికి వీలులేదు. వాటిని తొలగించడానికి రాష్ట్ర నాయకులు సమర్థమైన చర్యలు గైకొనలేదు. కనుకనే, ఉద్యోగాలు మొదలైన వాటిలో తెలంగాణావారు ప్రత్యేక సదుపాయాలు కోరడం జరుగుతున్నది. దీన్నిగుర్తించి ముల్కీ నిబంధనలను పొడిగించడానికి నిర్ణయించడం సముచితమే

కాని, ఇవి శాశ్వతంగా కొనసాగడం వాంఛనీయం కాదు. కాలం గడుస్తున్న కొద్ది రాష్ట్ర ప్రజలలో సమైక్య భావం పెంపొందాలి. ఆంధ్రప్రాంతంవారైనా, తెలంగాణా ప్రాంతంవారైనా మాట్లాడేది తెలుగే. వారి సంస్కృతి, సంప్రదాయాలు అన్నీ ఈ ఏక భాషను పురస్కరించుకుని వర్ధిల్లినవే. భాషా ప్రాతిపదికపైనే ఆంధ్రప్రదేశ్ అవతరించింది. కాగా, కొంత కాలంపాటు ఏ ప్రత్యేక రక్షణలు అవసరమైనా, వాటిని సాధ్యమైనంత త్వరలో తొలగించడం జరగాలి. ఇందుకు అనుకూలమైన పరిస్థితులను కల్పించడానికి రాష్ట్ర నాయకులు కృషి చేయాలి

సమితి వార్షికోత్సవం

ప్రతి సంవత్సరం అక్టోబరు 24వ తేదీన ఐక్యరాజ్యసమితి దినోత్సవం ప్రపంచమంతటా జరుపుకొనడం పరిపాటి ఈ ఏడాది కూడా అలాగే సమితి దినోత్సవం అన్ని దేశాలలో జరుగుతున్నది

ఈ ఉత్సవం లాంఛనప్రాయంగా జరుగుతున్నదైనా అంతకుమించిన ప్రాధాన్యం దానికి కలదనడంలో సందేహం లేదు సమితి ఉనికిని, దాని ఆశయాలను, విజయాలను, వైఫల్యాలను, అది ఎదుర్కొంటున్న సమస్యలను ఈ నాడు వివిధ దేశాల ప్రజలు జ్ఞాపకం చేసుకుంటారు వారి దృష్టి ఆయా సమస్యలపై, వాటి పరిష్కార కృషిపై కేంద్రీకృతమవుతుంది సమితి దినోత్సవం ముఖ్యంగా ఇందుకు ఉపయోగపడుతుంది

ఇరవై మూడేళ్ళ క్రిందట అవతరించిన ఐక్యరాజ్య సమితి విజయవంతమైందా, లేక విఫలమైందా అని అడిగితే, అవునని కాని, కాదనికాని సూటిగా సమాధానం చెప్పడం కష్టమే అది కొన్ని ఘనవిజయాలను సాధించింది కొన్ని వైఫల్యాలను కూడా చవిచూచింది కాని, దాని ప్రాధాన్యాన్ని కేవలం విజయ, వైఫల్యాలను బట్టే అంచనా వేయకూడదు ప్రథమ ప్రపంచ యుద్ధం తర్వాత ఏర్పడిన నానాజాతి సమితివలె కాకుండా ఐక్యరాజ్యసమితి ఇన్నాళ్లుగా కొనసాగడం, అది కొనసాగాలని అగ్రరాజ్యాలతో సహా ఇంచుమించుగా ప్రపంచ రాజ్యాలన్నీ కోరుకొనడం దాని విజయాలలో ముఖ్యమైనదని చెప్పాలి.

రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ మొన్నరాత్రి తమ రేడియో ప్రసంగంలో పేర్కొన్నట్టు ప్రపంచశాంతి ప్రస్తుతం రెండు అగ్ర రాజ్యాలమధ్య నెలకొన్న పరస్పర భీతిపై ఆధారపడి వున్నమాట నిజమే ఈరెండు అగ్ర రాజ్యాలు స్వీయ రక్షణ పేరుతో మహామారణాయుధాలను ఉత్పత్తి చేస్తున్నాయి ఒక దాని విషయంలో మరొకటి జోక్యం చేసుకుంటే ప్రపంచ యుద్ధం, సర్వ వినాశనం తప్పదనే భయంవల్ల అవి పరోక్షంగా శాంతికి కారణమవుతున్నాయి తప్ప శాంతి సుస్థిరతకు అవి ప్రత్యక్షంగా దోహదం చేయడంలేదు. అంటే ప్రపంచ శాంతి ఈనాడు అగ్రరాజ్యాల వివేకం మీద, దయాదాక్షిణ్యాలపైన ఆధారపడి వున్నదన్న మాట. రాష్ట్రపతి పేర్కొన్నట్టు ఇది నిజమైన శాంతి కాదు; కేవలం యుద్ధరాహిత్యం మాత్రమే కనుకనే, ప్రపంచ ప్రజలకు యుద్ధ భయం ఇన్నాళ్ళకు కూడా తొలగడం లేదు.

ప్రపంచ యుద్ధభయాన్నే కాక, చిన్నచిన్న స్థానిక యుద్ధాల ప్రమాదాన్ని కూడా ఐక్యరాజ్యసమితి తొలగించలేకపోయింది వియత్నాం ఇందుకు ఉదాహరణ. పశ్చిమ ఆసియా మరొక ఉదాహరణ ఈ రెండు చోట్ల సమితి ఇంతవరకు నిస్సహాయంగా వుండిపోయింది. చెకోస్లొవాకియా ఉదంతంతో అగ్రరాజ్యాల దురాక్రమణ నుంచి చిన్న రాజ్యాలకు రక్షణలేదని, ఈ విషయంలో సమితి చేయగలిగిందేమీ లేదని మరొకసారి విస్పష్టమైంది

ఇన్ని వైఫల్యాలకు లోనైనప్పటికి ఐక్యరాజ్యసమితి మనుగడ వ్యర్థం కాదనే అంగీకరించాలి డాక్టర్ జాకిర్ హుస్సేన్ చెప్పినట్టు ఐక్యరాజ్యసమితిలేని ప్రపంచాన్ని మనం ఊహించలేము ఏ అంతర్జాతీయసమస్య తలెత్తినా ప్రపంచ దేశాల ప్రతినిధులు సమావేశమై చర్చలు జరపడానికి, ఉద్రేకాలను ఉపశమింపజేసి, శాంతియుత పరిష్కారాన్ని అన్వేషించడానికి మిగిలిన వేదిక అదొక్కటే దాని వైఫల్యాలకు నిరాశ చెందడం కాదు; దాని విజయాలకు ప్రోదిచేయడమే ప్రతి దేశం తన కర్తవ్యంగా భావించక తప్పదు.

మధ్యప్రదేశ్ మంత్రివర్గ సంక్షోభం తెరవెనుక...

హరియానాలో మంత్రి వర్గం పతనమై మధ్యంతరపు ఎన్నికలు జరగడం, బీహార్, పంజాబ్, బెంగాల్, ఉత్తరప్రదేశ్ మంత్రి వర్గాలు పడిపోయి మధ్యంతర ఎన్నికలకు రంగం సంసిద్ధమైంది. మధ్యప్రదేశ్ ప్రభుత్వం కొంతకాలంగా అస్తవ్యస్తంగా కనిపిస్తున్నా అది నెట్టుకుపోవచ్చునని కొందరు వూహించారు.

"ఏ వ్యక్తి అయినా తనకుతాను నిలబడడానికి సాహసించలేకుంటే ఇతరుల సహకారంవల్ల ప్రయోజనం వుండదు" అనే లోకోక్తి సాధిక. రాజకీయ రంగంలో కూడా సహేతుకమని అనిపిస్తుంది. ఓట్లలో, సీట్లలో ఏ పార్టీకి కాంగ్రెసుకు వున్నంత బలం లేకపోయింది. కాంగ్రెసు నుంచి కొందరు పైదొంగి పదవులకోసం ప్రతిపక్షాలలో కలిసి తేలవ్వ మిశ్రమ మంత్రివర్గం ఏర్పడే అవకాశం లేకపోవడం, కొందరు కాంగ్రెసు వాదులు పదవులకు ఎగబ్రాకడంతో మిశ్రమ మంత్రివర్గం ఏర్పడింది. కాంగ్రెసును ఎదిరించిన పార్టీలకుగాని, కాంగ్రెసు నుంచి వైదొలగిన ప్రబుద్ధులకు గాని సమష్టి రాజకీయ, ఆర్థిక, తాత్విక విధానాల పోలికలైనా లేవు అధికారానికి రావాలంటే కాంగ్రెసు పోవారి కాంగ్రెసును ఓడించాలంటే కాంగ్రెసు వ్యతిరేకులంతా కలవాలనే పాషిక, అరాచక పోకడ మినహా వారిని కలిపే మరొక అంశం వున్నట్టు కనిపించదు ఏ పార్టీయైనా ఏదో ఒక ఆదర్శం ఆధారంగా పని చేస్తూ వుంటుంది. అట్టి ఆదర్శాన్ని ఆచరణలో పెట్టడానికి అధికారంవుంటే తప్ప సాధ్యం కాదు కావున అధికారాన్ని ఆశించడం పార్టీల సహజ వాంఛ.

కాని విభిన్న ఆశయాలతో విహరించే పార్టీలు కలిసి అధికారంలో మిశ్రమంగా వుండడం అట్టే సాధ్యమయ్యే పరిస్థితి కాదు. ఎవరికి వారు అధికారం ద్వారా ఆశయాన్ని సాధించడానికి ప్రయత్నించక తప్పదు అట్టి ప్రయత్నం ఇతరులతో సంఘర్షణకు దారి తీయడం, మిశ్రమ మంత్రివర్గాలు ఎడిపోవడం సామాన్యమైన రాజకీయ సంఘటనలు. కాని, కొన్ని ప్రత్యేక చారిత్రాత్మక సందర్భాలలో యుద్ధం విప్లవం లాంటి అసాధారణకాలాలలో దేశాన్ని ఏకం చేయగలిగిన జాతీయ సమస్యలపై తాత్కాలికంగా మిశ్రమ మంత్రివర్గాలు కొంతకాలం ఎలా చేసిన సంఘటనలు ప్రపంచంలో వున్నాయి. అలాగే తాత్విక ప్రాపంచిక విషయాలలో వ్యత్యాసం లేకపోయినా కార్యక్రమాలలో విభేదాలుండి ప్రత్యేక ఎజండాలతో కలిసి పనిచేసిన పార్టీల సాధ్యాలూ వున్నాయి.

విచిత్రమైన ప్రాతిపదిక

కాని, భారతదేశంలో నే దేర్పడి అంతర్గత కలహాలతో పతనమైపోతున్న మిశ్రమ మంత్రివర్గాల చరిత్రం పరిశీలిస్తే మాత్రం ఈ మిశ్రమ మంత్రివర్గాల ఏర్పాటుకు ఏ రాజకీయ విధానం, కార్యక్రమం ఆధారం కాక కేవలం కాంగ్రెసు వ్యతిరేకతే ఆధారమని తెలుస్తుంది.

వ్యతిరేకత మాత్రమే ఒక విధానం ఎన్నటికీ కానేరదు దీని తర్వాత కార్యక్రమం ఏమిటి అనేదే వారి ఉనికిని నిర్ణయిస్తుంది మంచో, చెడో విధానం ఒకటో, లేక పలుచటివున్న రెండు పార్టీలైనా కొంతకాలం కలిసివుండవచ్చు అది సాధ్యం కానప్పుడు అధికారం కావాలంటే ఎవరికోసారైనా కలవడం మినహా గత్యంతరం లేనప్పుడు కలగా

శ్రీ జి. సి. కొండయ్య

పులగం తప్పదు ఇట్టి మిశ్రమ మంత్రివర్గాలు లోకంకోసం ఏవో పెద్ద పథక ప్రకటనలు చేసినా అంతర్గతంగా అధికార పనిపోగం మినహా ఈవార్టీలకు మరొకధ్యేయం లేకపోయిందని భారతదేశంలో రాష్ట్రం తర్వాత రాష్ట్రంలో ఎతనమైన సంఘటనలు వెల్లడించాయి

నేడు మధ్యప్రదేశ్‌లో మిశ్రమ మంత్రివర్గానికి సంబంధించిన సంక్షోభమిచూసే ఈ విషయం మరింత స్పష్టమౌతుంది అంతేకాదు, నేటి మిశ్రమ మంత్రివర్గంలో ఒకరిపై ఒకరు ఆరోపిస్తున్న విషయాలు ఎరిక్షీస్తే వీరి కలయికకు, నేడు ఎడిపోవడానికి ఆధారమైనది నైతిక రాజకీయ సూత్రాలు కాక కేవలం ఎదవులపంచకం, వాటిని పదిలపరుచుకొనడానికి ఎలా ఎని చేయాలో అనే ఆలోచనలు మినహా మరొక సూత్రం ఈ పార్టీలను బంధించలేదని తెలుస్తుంది. కాంగ్రెసుపార్టీ పదవులను కాపాడుకొనడానికి మంత్రి పదాల సంఖ్య అనవసరంగా పెంచుకున్నారని శాసనసభ్యుల జీతాలు విపరీతంగా పెంచివేశారని వాపోయినారు కాని, మధ్యప్రదేశ్‌లో మిశ్రమ మంత్రివర్గాన్ని కాపాడుకొనడానికి 36 వరకు మంత్రుల సంఖ్య పెంచుకోక తప్పలేదు. శాసనసభ్యుల జీతం ఏరాష్ట్రంలో లేనంత నెలకు రూ 450 లకు పెంచి దినుత్తెరోజుకు 25 లకు పెంచుకోక తప్పలేదు. ఇవి ఒకానొకరంగంగా కనిపించే విషయాలు. కాని, అంతరంగం కుమిలి ఇప్పుడు బయటపడిన విషయాలు నేటిమిశ్రమమంత్రివర్గ స్వభావాన్ని స్పష్టంగా బయటపెడ్తున్నాయి.

రాజమాతవర్గం, జనసంఘం, కాంగ్రెసు నుంచి వైదొలగినవర్గం కలిసి సంయుక్త విధాయక్ దళ్ మిశ్రమ మంత్రివర్గాన్ని ఏర్పరిచాయి ఏ ఎస్. పి, ఎస్ ఎస్. పి. లు వున్నా గణనీయమైన సంఖ్యలో లేవు. కాంగ్రెసును వదలివెళ్ళిన 60 మందికి పైబడి కలిసి తేలవ్వ మిశ్రమ మంత్రివర్గం స్థాపన కాలేదు. ఎవరికివారు అధికారంలో వుండడానికి విధాయక్ దళ్ ఏర్పడడం మినహా దీనికొక రాజకీయ కార్యక్రమమంటూ లేదు, ఇందులోనైనా ఒక పార్టీగా వున్నది జనసంఘం మాత్రమే. స్వప్రయోజనాలకోసం, అధికార సంపాదన కోసం కాంగ్రెసు నుంచి వైదొలగిన వారికి అవకాశ విధానం మినహా వారి ప్రకటనల ప్రకారం చూచినా ఒక విధానమంటూ లేదు పోతే, రాజమాత వర్గం పార్టీకాదు అనిన అడిగినవన్ని నీటు అమె పాత రాజ్య ప్రాంతంలో కాంగ్రెసు యిచ్చి వున్నట్టయితే ఆమె వర్గం కాంగ్రెసులోనే వుండి వుండేది ఆమె ఏనాడూ ఒక విధానాన్ని ప్రకటించడం కాని, లేక కాంగ్రెసుతో రాజకీయ విభేదాలున్నట్టుకాని ప్రకటించి ఎరుగదు అయితే ఇక ఈ మిశ్రమ మంత్రివర్గానికి విధానమేమిటనేది మిశ్రమ మంత్రివర్గంలో ముఖ్యభాగమైన జనసంఘ్ ప్రకటన చూస్తే తెలుస్తుంది

"కచ్ సత్యాగ్రహం తర్వాత జనసంఘ్ మంత్రులు తిరిగి మంత్రివర్గంలో చేరేబట్టుకు బదిలీలు కాని, ప్రమోషన్లు కాని ఆయా శాఖలకు సంబంధించిన మంత్రులకు తెలియకుండా ముఖ్యమంత్రి చేయకూడదని అంగీకరించబడింది" అని చెప్పి "రాజకీయ సంబంధాలు, కారణాల ఆధారంతో ఎవరికివారు కంట్రాక్టులు, గ్రాంటులు యివ్వకూడదు." అని ఉదహరించారు

విధాయకదళ్ కార్యక్రమంలో రాష్ట్రానికి, ప్రజలకు సంబంధించిన సమస్యల విషయం కాని లేక సంస్కరణల విషయంలోకాని ప్రత్యేక వైఖరిని ప్రకటించడమూ లేదు, అవలంబించనూలేదనేది స్పష్టం, మంత్రివర్గాన్ని అడ్డోన ఎరచిన విషయాలు ట్రాన్స్‌ఫరీలు, ప్రమోషన్లు, కంట్రాక్టులు, గ్రాంటులలాగే కనిపిస్తున్నాయనేది జనసంఘ్ ప్రకటనలో కనిపిస్తుంది

"కోడలికి బుద్ధి చెప్పి..."

కాంగ్రెసు ప్రభుత్వ హయాంలో అవినీతి, లంచగొండితనం, ఏకపాతం అధికమైనవని ఈ పార్టీలు గగ్గోలు పెట్టాయి మంత్రులలో కొందరిపై అట్టి ఆరోపణలు కూడా చేయబడినాయి కాని సరిగ్గా ఇప్పుడు అట్టి తీవ్రమైన ఆరోపణలు మంత్రి వర్గంలో ఒకరిపై ఒకరు స్వేచ్ఛగా చేస్తున్నారు. "మంత్రివర్గంలో లంచగొండితనం బంధుప్రీతిపాతం తీవ్రతరమైనది దీని వ్యతిరేకంగా కంట్రాక్టులు యివ్వబడినాయి. రాజకీయ కారణాలతో వుద్యోగాలు యివ్వబడినాయి. పదకొండు లక్షం గోనెచాపల కంట్రాక్టు పెండిరు ఫారమైన పేయని వారికి కివ్వబడింది, అనేక సందర్భాలలో ఇట్టి చర్యలు జరుగుతున్నాయి" అని ఒక ప్రకటనలో చెప్పబడింది.

"పదవులోసమైన పార్టీలకలయిక అయినప్పుడు పదవులను ఎందుకు వినియోగించినా నివారించడం కష్టమైపోయింది. కారణం ఎవరిని ఏమనినా వారు విడిపోతే మంత్రివర్గం పతనమై అందరి పదవులు పోతాయనేది ఒకవైపు. ఏ పార్టీకి ఆ పార్టీ తన పార్టీవారిపై కఠినంగా ప్రవర్తిస్తే మరొకపార్టీలో వారు కలిసిపోతే మంత్రివర్గంలో ఎరుపటి తగ్గిపోతుందని, మంత్రివర్గంలో ఏభాగానికాభాగం రెండవవైపు అందరినీ స్వేచ్ఛగా వదలినట్టున్నారు" అని "భోపాల్ సమాచార్" అనే దినపత్రిక సంపాదకీయం వ్రాసింది

ఇంతేకాదు—మంత్రివర్గంలో ఎవరికి వారు పదవులు వినియోగించుకొని పార్టీ బలాన్ని పెంపొందించుకునే ప్రయత్నం చేయడం, ఆ క్రమంలో మంత్రివర్గంలో భాగస్వాములైన పార్టీల మధ్య సంఘర్షణలు అనివార్యమైతే ఆశ్చర్యపడ నక్కరలేదు మధ్యప్రదేశ్ మంత్రివర్గంలో సరిగా ఇదే జరిగింది. పర్గుకా జిల్లా కొండకాతుల ప్రభావంలో వుంటుంది ఈ జిల్లా నుంచి ఒక జనసంఘ ప్రతినిధి కొండకాతుల మంత్రి. అలాగే మరొక జిల్లా నుంచి వచ్చిన జనసంఘ ప్రతినిధి మరొక మంత్రి ఈ మంత్రులు ఎవరికి వారు వారి వారి జిల్లాలలో తమ పార్టీ ప్రాబల్యాన్ని పెంచుకొనడానికి మంత్రి పదవులను వినియోగించుకుంటున్నారని, దీనినిరగ్గించడానికి ముఖ్యమంత్రి తన మురా వారికి ఎరిగా మంత్రి పదవులిచ్చి ఇతరులను వంచిస్తున్నారని, అదే విధంగా తన మురాను దాను లైన వుద్యోగులకు ప్రమోషన్లు, ఇతరులకు ట్రాన్స్‌ఫరీలు ఒక విధానం అయినదని ఒకరిపై ఒకరు ఆరోపించుకొంటున్నారు మంత్రివర్గమే ఎతనమైపోయే పరిస్థితులు ఏర్పడినవి. కాంగ్రెసు నుంచి వైదొలగినవారు, రాజమాత మురా కలిసి యేర్పడిన "లోకసేవక్ దళ్" నాయకత్వానికి రాజమాత రాజీనామా యిచ్చింది.

ఈ సంఘటనలను బట్టి మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటుకు అది వున్నా ఎడిపోయినా అందుకు ఆధారమైన కారణాలు ప్రజలకు సంబంధించినవి కావని, ఈ కలయిక, విడిపోయుట ఆధారం రాజకీయ సాంఘిక ఆదర్శాలు కాక కేవలం ఎదవులు సంపాదించుకొనడం, నిలుపుకొనడమే ప్రాథమిక కారణమని తెలుసుకొనడం కష్టం కాదు. సంఘంలో ఎరుపుకుపోతున్న అవినీతి, బంధు ఏకపాతం, స్వార్థం ఒక వైపు, అధికారంలో వున్నవారు ఎరిపాలనను అక్రమమార్గాలలో వినియోగించడం, లంచగొండితనం, బొంగ వ్యాపారం, ప్రమిత్వ రహస్య దుర్వినియోగం కావడం అనేది పాలనా సమస్యమాత్రం కాదు. కాంగ్రెసువార్టవల్లనే ఇవన్నీ ప్రబలిపోయిందనేది చౌకబారు ప్రచారం మాత్రమే అవుతుంది ఇది ఒక సాంఘిక దుష్టపోకడగా దేశంలో ప్రబలుతోంది అధికారంలో వున్నా, బయటవున్నా పార్టీలు ఈపోకడలో భాగస్వాములై ఎదవులను సంపాదించడమో లేక కాపాడుకొనడమో మార్గమైతే ఏ పార్టీ అధికారంలో వున్నా ఈ క్రమంలో అవి అప్రతిష్టపాలుకాకతప్పదు అదే నేటిమిశ్రమ ప్రభుత్వాల పతనాలకు కారణాలలో ఒకటి అయింది. ఇట్టి కలయికలలో మంత్రివర్గాలు అట్టేకాలం నిలబడలేవు. నిలబడినా సాధించే ప్రగతి అంటూ ఉండదు. నేటి సాంఘికమైన అక్రమ పోకడలను అరికట్టే బాధ్యత రాజకీయపార్టీలదేనన్నది వివాదరహితం కావున ఓటర్లలో కుల, మత, ప్రాంతీయ, స్వార్థ, సంకుచిత పోకడలను ప్రేరేపించి బలపరచబడిన సంపాదించగలమనే భ్రమకులోనై దుర్గతికి దేశాన్ని నెట్టారు,

బొర్నలలోని వ్యక్తి

నోబెల్ బహుమతి గ్రహీత

డాక్టర్ హెచ్.జి. ఖొరానా

ఎవరో చెబితేగాని మనవారి గొప్పతనం మనకు తెలియని పరిస్థితి మనకు కొత్తది కాదు. ఈట్స్ కవి ప్రకటిస్తేకాని రవీంద్ర కవీంద్రుని "గీతాంజలి"లోని మాధుర్యం, ప్రాశస్త్యం మనకు అవగాహన కాలేదు. అందువల్లనే, తనకు నోబెల్ బహుమతి వచ్చిందని ప్రకటించడానికి వచ్చిన సహచరులను, అధ్యాపకులను, మేధావులను రవీంద్రుడు కనిపెట్టాడు

అలాగే మొన్న మరి ఇద్దరితో పాటు వైద్య, జీవరసాయన శాస్త్రాలలో నోబెల్ బహుమతి పొందిన డాక్టర్ హరగోవింద్ ఖొరానా మావాడేనని మనం చంకలు కొట్టుకుంటున్న సమయంలో డాక్టర్ ఖొరానా స్వదేశంలో ప్రోత్సాహం లేక విదేశాలకు వెళ్ళి అమెరికన్ పౌరసత్వం పొందాడని తెలుసుకున్న భారతీయులకు కలిగిన ఆవేదనకు, ఆశ్చర్యంగానికి అంతువుండదు.

భారతీయులలో నోబెల్ బహుమతి పొందినవారు ఇద్దరే ఇద్దరు. ఒకరు రవీంద్రనాథ్‌టాగోర్ (1913) కాగా, రెండవవారు సర్ సి. వి. రామన్(1930). మరి 38 సంవత్సరాలకు ఒక భారతీయునికి నోబెల్ బహుమతి వచ్చిందని సంతోషిస్తూ వుంటే, ఆతడు "భారతీయ పౌరుడు"కాదని తెలుసుకున్నప్పుడు ఆవేదన కలగడం సహజమే.

ప్రపంచ ప్రఖ్యాత అమెరికన్ జీవరసాయన శాస్త్రవేత్త డాక్టర్ మెల్విన్‌కాన్ డాక్టర్ ఖొరానా ఇటీవలి తరాలలో ప్రఖ్యాత శాస్త్రవేత్త అని ప్రశంసించారు. అంతేకాదు—నోబెల్ బహుమతికి అర్హులైన మరి అయిదుగురు భారతీయ శాస్త్రవేత్తలు అమెరికాలో వున్నారని, వారిని భారతదేశం తోడితీసుకుపోవడం ఆశ్చర్యకరంగా వున్నదని ఆయన అన్నారు కూడా!

డాక్టర్ ఖొరానా ప్రస్తుతం అమెరికాలోని ఎన్‌జైమ్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్‌లో డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు బ్రిటన్‌లో ఉన్నత విద్యాభ్యాసం ముగించుకుని ఇండియాకు తగిన ఉద్యోగం కోసం ఆయన తిరిగివస్తే ఒకనాటికి నోబెల్ బహుమతి పొందగలిగిన ఆయనను గుర్తించినవారేలేరు. ఇంతచేస్తే ఆయన కోరిన వుద్యోగం బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్‌లో లెక్చరర్‌షిప్పు!

డాక్టర్ ఖొరానా రాయపూర్‌లో జన్మించారు, పంజాబ్ యూనివర్శిటీ నుంచి ఆయన రసాయనశాస్త్రంలో ఎమ్. ఎస్. సి. డిగ్రీ తీసుకున్నారు. తరువాత లివర్పూల్ స్కీము కింద స్కాలరు షిప్పుపై ఆయన లండన్ వెళ్ళి ఉన్నత విద్యాభ్యాసం చేసి ఇండియా తిరిగి వచ్చి ఆశాభంగం పొంది మరల కేమ్ బ్రిడ్జి వెళ్ళిపోయారు, అక్కడ 1950-52 సంవత్సరాలలో నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ అలెగాండర్ టాడ్ వద్ద పరిశోధన కార్యక్రమం నిర్వహించి పిమ్మట అమెరికాకు. ఆ తరువాత కెనడాకు వెళ్ళారు. ఇక ఇండియాలో తనకు భవిష్యత్తు లేదని నిశ్చయించుకుని రెండేళ్ళ క్రితమే ఆయన అమెరికన్ పౌరసత్వాన్ని స్వీకరించారు.

ఇండియా వల్ల ఆయనకు ఇప్పటికీ అభిమానం వున్నది కాని. ఇక్కడ పరిస్థితులను గురించి కొంచెం బాధతో మాట్లాడుతారట. ఆయన వివాహం కూడా ఒక స్వీడ్ వనితతోనే జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు డాక్టర్ ఖొరానా సోదరులిద్దరు ఇప్పటికీ ఢిల్లీలో పనిచేస్తున్నారు.

నోబెల్ బహుమతిపరంగా తనకు లభించే అయిదు లక్షల పాతికవేల రూపాయలను ఆయన మరి ఇద్దరు అమెరికన్ శాస్త్రవేత్తలతో కలిసి ఎంచుకోవలసి వస్తుంది. అయితే వీరు ముగ్గురుకలిసి పని చేయలేదు. ఎవరికివారే విడివిడిగా పనిచేశారు అయినా. అందరి ఫలితాలు ఒక్కటైనాయి డాక్టర్ ఖొరానా పరిశోధన ఫలితంగా ప్రొటీన్లలోని జీవవ్యక్తికి సంబంధించిన రహస్యాలు వెలడైనవట. దీని ఫలితంగా పెప్టటుబులలో రసాయన ప్రక్రియద్వారా జీవవ్యక్తిని సృష్టించడం అద్యతన భావిలో మానవునికి సాధ్యం కావచ్చునట.

ఇంతటి అద్భుత విజయాన్ని సాధించిన డాక్టర్ ఖొరానా వయస్సు 46 సంవత్సరాలే

— టి

వియత్నాం సమస్యపై ముఖాముఖి చర్చలు

హానోయ్‌కి సైగాన్ విజ్ఞప్తి

సైగాన్, అక్టోబర్ 24—వియత్నాం యుద్ధానికి స్వస్తిచెప్పడానికి ముఖాముఖి చర్చలకు రావలసిందిగా హానోయ్‌కి దక్షిణ వియత్నాం తిరిగి విజ్ఞప్తి చేసింది.

ఐక్యరాజ్యసమితి వార్షికోత్సవం సందర్భంలో దక్షిణ వియత్నాం ప్రభుత్వం ఈ విజ్ఞప్తి చేసింది.

దౌర్జన్య దర్యలు, విద్రోహ కార్యక్రమాల ద్వారా హానోయ్, వియత్కాంగ్ గిరిలాలు తమ దుర్మార్గమణను కొనసాగిస్తున్నారని సైగాన్ విదేశాంగశాఖ ప్రతినిధి ఆరోపించారు.

అట్టి పరిస్థితిని ఎదుర్కొనడానికి దక్షిణ వియత్నాం సాయుధ దళాలు, ప్రజలు సమైక్య పోరాటానికి సన్నద్ధం కావాలని విదేశాంగ శాఖ విజ్ఞప్తి చేసింది.

సహకారం ద్వారా సమస్యల పరిష్కారం

ఐక్యరాజ్యసమితి వార్షికోత్సవం సందర్భంలో నేపాల్ రాజు సందేశం

ఖట్మండూ, అక్టోబర్ 24—

ప్రపంచం ఈనాడు ఎదుర్కొంటున్న సమస్యలు సహకారం, అవగాహన, ప్రేమ, సోదరభావం ద్వారా సమితిలో పరిష్కారం కాగలవన్న విశ్వాసాన్ని నేపాల్ రాజు మహేంద్ర నేడు వ్యక్తం చేశారు.

ఐక్యరాజ్య సమితి 23 వ వార్షికోత్సవం సందర్భంలో నేపాల్ రేడియో ద్వారా ప్రసంగిస్తూ ప్రపంచ శాంతిని సాధించాలన్న లక్ష్యంలో చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా అన్ని దేశాలు కృషి చేసినప్పుడు, అగ్ర రాజ్యాలు సమితి లక్ష్యాలపట్ల విశ్వాసం వుంచినంత కాలం సమితి మహత్తర సిద్ధాంతాలు ప్రకాశించగలవని పేర్కొన్నారు.

వియత్నాం, చెకోస్లొవాకియావంటి సమస్యలు ఉత్పన్నమైనా వాటికి పరిష్కార మార్గాలనుకూడా కనుగొనవచ్చునని ఆయన అన్నారు.

సమితి లక్ష్యాలపట్ల విశ్వాసంవుంచాలని, అది దీర్ఘకాలం మనగలగడానికి కృషి చేయాలని రాజు మహేంద్ర ఉద్బోధించారు.

కల్లోలిత ప్రపంచంలో శాంతి స్థాపనకు ప్రతి దేశం ప్రపంచ సంస్థను బలిష్ఠం చేయడానికి కృషి చేయాలని నేపా

ఐక్యరాజ్యసమితిలో వీటో అధికారం

వదలుకొనడానికి అగ్రరాజ్యాలు సంసిద్ధం కావాలని శ్రీ మురార్జీదేశాయ్ సూచన

రాజ్యకూటాలతో నిమిత్తంలేకుండా మెజారిటీ నిర్ణయంతో వివాదాలను పరిష్కరించాలని వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 —

ఐక్యరాజ్య సమితిలో తమ వీటో హక్కును వదలుకొనడానికి అగ్ర రాజ్యాలు సంసిద్ధం కావాలని ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ నేడు సూచించారు.

సమితి దినోత్సవం సందర్భంగా నేడిక్కడ జరిగిన ఒక ఉత్సవంలో శ్రీ దేశాయ్ ప్రసంగిస్తూ. "రాజ్య కూటాలు లేని పక్షంలో అసలు ప్రపంచంలో యుద్ధమే వుండదు" అని స్పష్టంచేశారు.

రాజ్య కూటాలతో నిమిత్తం లేకుండా సభ్య దేశాలలో అధిక సంఖ్యాకుల నిర్ణయంతో ప్రతి సమస్యను పరిష్కరించడం జరిగే పక్షంలో శాంతి సాధన కృషిలో ఐక్యరాజ్య సమితి పాత్ర మరింత ఎటిష్టం కాగలదనడంలో తమకెట్టి సందేహం లేదని ఉప ప్రధాని ఉద్ఘాటించారు.

ఐక్యరాజ్యసమితిలో ఇండియాకు విశ్వాసం కలదని పునరుద్ఘాటిస్తూ, ప్రపంచంలో మన్నికగల శాశ్వత శాంతి ద్వారా ప్రగతి సాధించాలన్న సమితి లక్ష్య సాధనకు, ఇండియా అనుసరిస్తున్న విధానాన్ని అనుసరిస్తున్నదని శ్రీ మురార్జీ దేశాయ్ వివరించారు.

వీటో హక్కును వదలివేయాలని కాను విజ్ఞప్తి చేయడం అర్థరహితమైనదేనని, అగ్రరాజ్యాలు తమంతతామే ఆ హక్కును వదలుకొనాలని శ్రీ మురార్జీ పేర్కొన్నారు.

ప్రస్తుతం అగ్ర రాజ్యాలలో పాటు అన్ని దేశాలు ప్రపంచంలో యుద్ధాలను నివారించాలని కోరుతున్నాయి. ప్రజలు శాంతి పథాన్ని విశ్వసించడం, శాంతి పట్ల వున్న ప్రేమతో లేదని, విధ్వంసకాండ వల్ల భయం కారణంగానేనని ఆయనచెప్పారు.

శాంతిస్థాపన కృషిలో తమ "బాధ్యత"ను అగ్రదేశాలు గ్రహించేటట్టు చేయడంలో సమితి విజయం పొందేపక్షంలో, సమితి కార్యక్రమాలు సమర్థవంతంగా వుండగలవని శ్రీ మురార్జీ వివరించారు. శాంతి పథంలోకి ఇతర దేశాలను బలవంతంగా చిన్న దేశాలు రప్పించడాలవని, రప్పించడానికి బలప్రయోగం కూడా అవాంఛనీయమని శ్రీ మురార్జీదేశాయ్ ఉద్ఘాటించారు.

బలహీన దేశాలకు తోడ్పడడంలో తమ బాధ్యతను నంపన్న దేశాలు గుర్తించేటట్టు చేసే పక్షంలో, ఐక్యరాజ్య సమితి శాంతి సాధన కృషిలో మరొక "ముందడుగు" వేయగలదని ఆయన సూచించారు. అయితే, తమ స్వప్రయోజనాలకు అనువుగా బలహీన దేశాలకు సంపన్న దేశాలు సహాయం చేయరాదని కూడా ఆయన స్పష్టం చేశారు.

తమకు అనుగుణంగా లేనిపక్షంలో ఐక్యరాజ్య సమితిని దేశాలు విమర్శిస్తున్నాయని, సమితి పాత్ర గురించి ఆ విధంగా యోచించడం సక్రమం కాదని, సమస్యా పరిష్కారానికి "సమైక్య కృషి" నిమిత్తం సమితి ఉద్దేశింపబడినదని శ్రీ మురార్జీ దేశాయ్ స్పష్టం చేశారు.

దక్షిణాఫ్రికా జాతివివక్ష విధానం

ప్రపంచ శాంతికి ముప్పు అని సమితి సంఘం హెచ్చరిక

న్యూయార్క్, అక్టోబర్ 24 — దక్షిణాఫ్రికా అవలంబిస్తున్న దురాక్రమణ విధానాలు, చర్యలు అంతర్జాతీయ శాంతికి ముప్పుగాను, సమితికి సవాల్‌గాను పరిణమించినదని జాతి వివక్షపై సమితి సంఘం హెచ్చరించింది.

సమితి తన హక్కులకు లోబడి సత్వరమే దక్షిణాఫ్రికాపై గట్టి చర్య గైకొనాలని ఆ సంఘం కోరింది.

129 పేజీలు గల ఈ నివేదికను జాతి వివక్షపై వార్షిక చర్చ ప్రారంభించిన జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సంఘం సభ్యులకు అందజేశారు.

ఈ సంఘం అధ్యక్షుడు మేజర్ జనరల్ పద్మబహాదూర్ ఖాత్రి (నేపాల్) మాట్లాడుతూ గత సంవత్సరకాలంలో దక్షిణాఫ్రికాలో జాతివివక్షను నిర్మూలించడంలో ఎట్టి పురోభివృద్ధి సాధించలేదని పేర్కొన్నారు.

వర్ధమాన దేశాలకు విదేశీ సహాయం

సమితి ఆర్థిక సంఘంలో శ్రీ జె. ఎన్. మెహతా సూచన

న్యూయార్క్, అక్టోబర్ 24 — అంతర్జాతీయ విత్తంలో కొంత భాగాన్ని అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ నిధులను ఎప్పటికప్పుడు భర్తీ చేయడానికి కేటాయించవలసిందిగా జనరల్ అసెంబ్లీ ఆర్థిక వ్యవహారాల సంఘంలో ఇండియా సూచించింది.

భారత ప్రతినిధి, గుజరాత్ ఆర్థిక మంత్రి శ్రీ జె. ఎన్. మెహతా జనరల్ అసెంబ్లీ ఆర్థిక సంఘంలో విదేశ వనరుల సమస్యను గురించి మాట్లాడుతూ. వర్ధమాన దేశాలకు విదేశ వనరులను పెంచాలని కోరారు.

ప్రస్తుతం అంచనాల ప్రకారం దక్షిణ ఆసియా దేశాలు తమ తలసరి ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి 150 సంవత్సరాలు పట్టగలదని ప్రపంచబ్యాంకు నివేదికలో పేర్కొన్న విషయాన్ని ఉదహరిస్తూ, ఆ ప్రాంతం ప్రజలు తమ జీవన ప్రమాణాల పెంపుదలకు అంత కాలం వేచి చూడజాలరని ఆయన హెచ్చరించారు.

దీనివల్ల స్వేచ్ఛాయుతమైన ప్రజాస్వామ్య ఆర్థికవ్యవస్థ దెబ్బతినగలదని శ్రీ మెహతా స్పష్టం చేశారు.

విదేశ సహాయానికి, వర్ధమాన దేశాల పెరుగుదల రేటుకు సరాసరి సంబంధం కలదని సమితి ప్రచురించిన పత్రాలలో పేర్కొనబడినదని శ్రీ మెహతా అన్నారు.

కేప్‌కెనెడీకి అపోలో యాత్రికుల పునరాగమనం

కేప్‌కెనెడీ, అక్టోబర్ 24 — అపోలో-7 కోదన్ యాత్రికులు వాల్టర్ షిర్రా, డాన్ ఐసెల్, వాల్టర్ కనింగ్‌హామ్ "ఎస్సెక్స్" నౌకలో మొన్న రాత్రి విశ్రాంతి తీసికొన్న తర్వాత విన్న తిరిగి ఇక్కడికి వచ్చారు.



ఢిల్లీలో రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ గురువారంనాడు ప్రారంభోత్సవం చేసిన రవీంద్ర రంగశాల (ఆరుబయలు థియేటర్). దీన్ని టాగోర్ శతజయంతి స్మృతిచిహ్నంగా నిర్మించారు.

పశ్చిమ జర్మనీలో ఉద్యోగుల ఆత్మహత్యలు

గత సోమవారంనుంచి రక్షణశాఖ అధికారి జాడ తెలియడంలేదని ప్రకటన

బాన్, అక్టోబరు 24 —

పశ్చిమ జర్మనీ రక్షణ శాఖకు చెందిన ఉద్యోగి ఒకరు గత సోమవారం నుంచి కానరావడం లేదని, ఆయన కోసం పోలీసులు గాలిస్తున్నారని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

కాను ఆత్మహత్య చేసుకొన తలపెట్టినట్టు తన కుటుంబానికి ఆయన ఒక లేఖ వ్రాసిపెట్టారని ఒక వార్తా పత్రిక తెలియజేసింది.

గత రెండు వారాలలో పశ్చిమ జర్మనీ ఉద్యోగులలో పలువురు ఆత్మహత్య చేసుకొన్నారు. వాటిలో ఒక ఆత్మహత్యపై గూఢచారి దర్యాప్తు జరపవలసి వచ్చింది.

తప్పిపోయిన ఉద్యోగి పేరు గెర్హార్ట్ బోహెమ్ అని. ఆయన హోదా సైన్యంలో సార్జెంట్ హోదాకు సమానమైనదని ప్రభుత్వ ప్రతినిధి తెలియచేశారు.

ఆ ఉద్యోగి కోటు, పెట్టె మొన్న రాత్రి బాన్‌లో కనుగొనబడినట్టు పోలీసులు చెప్పారు.

వాటిలో సీనియర్ ఉద్యోగిగా పని చేసిన రియల్ అడ్మిరల్ హెల్మన్ లూర్డ్కేను అక్టోబర్ 9 వ తేదీన అజ్ఞాత వ్యక్తి కాల్చినాడని. ఆయన ఒక విదేశానికి గూఢచారిగా పనిచేస్తున్నట్టు అనుమానించబడినారని ఫెడరల్ ప్రాసిక్యూటర్ చెప్పారు.

అక్టోబర్‌లోనే పశ్చిమ జర్మనీ గూఢచారి శాఖ ఉన్నతాధికారి జనరల్ హన్ వెంట్‌లాండ్ కూడా ఆత్మహత్య చేసుకొన్నారు.

గత గురువారంనాడు రక్షణ మంత్రిత్వ శాఖ ఉద్యోగి కర్నల్ జోహార్‌గ్రిడు ఆత్మహత్య చేసుకున్నారు.

ఆర్థిక మంత్రిత్వ శాఖలోని విదేశ సహాయ విభాగంలో పనిచేసే ఉద్యోగి ఒకరు వారం రోజులక్రితం ఆత్మహత్య చేసుకున్నట్టు అధికార రీత్యా ప్రకటించారు.

ఉత్తర సుమిత్రాలో విద్యార్థులచే చైనా వ్యతిరేక ప్రదర్శనలు

జకర్తా, అక్టోబర్ 24 — ఆగ్నేయ సుమిత్రాలోని జాంబి పట్టణంలో విన్న కొన్ని వేల మంది విద్యార్థులు సింగపూర్ యూనివర్సిటీలో కలిగిన రిబ్బర్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీపై దాడిచేశారు. ఆ తర్వాత చైనా దుకాణాలపైన, ఇళ్ళపైన దాడాపు గంటసేపు రాళ్ళు రువ్వారు.

ఇద్దరు ఇండోనీసియన్ నావికులను గత వారంలో సింగపూర్‌లో ఉరి తీసినందుకు నిరసనగా గత సోమవారంనుంచి జాంబి పట్టణంలో విద్యార్థులు ప్రదర్శనలు చేస్తున్నట్టు అంటారా వార్తా సంస్థ తెలియజేసింది.

జాంబిపట్టణ జనభా రెండులక్షలు కాగా, వారిలో 30 వేలమంది చైనీయులు. వారం దరు సింగపూర్‌కు రబ్బరు ఎగుమతి చేయడంపై జీవిస్తున్నారు.

జపాన్ యువజన బృందం బొంబాయి ఆగమనం

నగరంలో నాలుగురోజుల సుహృద్భావ పర్యటనకు

బొంబాయి. అక్టోబరు 24 — సింగపూర్ నుంచి నేటి ఉదయం ఇక్కడకు వచ్చిన జపాన్ యువజన బృందానికి ఘనస్వాగతం లభించింది. ఈ బృందంలో 205 మంది యువకులు 93 మంది యువతులు వున్నారు. నగరంలో నాలుగు రోజులపాటు వీరు పర్యటిస్తారు.

భారతీయ యువకులు. బొంబాయిలోని జపాన్ విద్యార్థులు ఈ బృందానికి ఘనస్వాగతం చెప్పారు.

పశ్చిమ జర్మనీలో ప్రజాస్వామ్యం పటిష్టతకు తగు చర్యలు

సూచనలు చేయడానికి కాంగ్రెసుచే కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 — కాంగ్రెసు పార్టీకి చెందిన సుబ్రహ్మణ్యం కమిటీ తన తొలి సమావేశాన్ని గోవాలో వచ్చేనెలలో ఎ. ఐ. సి. సి. సమావేశం జరిగే కాలంలో జరుపుతుంది.

ఈ కమిటీకి తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి సుబ్రహ్మణ్యం చైర్మన్, పార్లమెంటులో కాంగ్రెసు పార్టీ ఉపనాయకుడు శ్రీ ఎస్. ఎన్. మిశ్రా కన్వీనర్.

"జాతీయ సమైక్యత, మత ప్రమేయం లేని రాజ్యాంగం. ప్రజాస్వామ్యం, సోషలిజం" శక్తుల ఎటిష్టం గావించడానికి తగు చర్యలను సూచించే నిమిత్తం గత జూన్ నెలలో ఈ కమిటీని ఎ. ఐ. సి. సి నియమించడం జరిగింది.

కమిటీ సభ్యుల పేర్లను విన్న ఎ. ఐ. సి. సి ప్రకటించింది. కేంద్ర మాజీమంత్రి శ్రీ మనుభాయ్ షా, ప్రముఖ ఐ. ఎన్. టి. యు. సి. నాయకుడు శ్రీ ఎస్. ఆర్. వాసవదా, బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎ. కె. హఫీజ్‌కాంలను సభ్యులుగా నియమించారు.

బరౌనీ పెట్రోలు శుద్ధి కర్మాగారం

నవంబర్ 1 నుంచి తిరిగి పని చేయగలదట

గౌహతి. అక్టోబర్ 24 — గత నాలుగవ తేదీన వరదల తీవ్రతకు తీస్తా వంతెన వద్ద 720 మైళ్ళ పొడవుగల నహర్‌కటియా-బరౌని క్రూడాయిల్ పైప్ లైన్ దెబ్బతినడం కారణంగా వారం రోజుల క్రితం మూతబడిన బరౌనీ పెట్రోల్ శుద్ధి కర్మాగారం తిరిగి నవంబర్ ఒకటవ తేదీ నుంచి మామూలుగా పనిచేయడం ప్రారంభించ గలదని విన్న ఇక్కడి అధికారవర్గాలవారు తెలిపారు.

వరద వల్ల గొట్టాలు పగిలిపోయిన తీస్తా వంతెన వద్ద కొత్తగా పైప్‌ను వేయడం నవంబరు ఒకటవ తేదీ నాటికి పూర్తి కాగలదని ఆ వరలు తెలియచేశాయి.

దీపావళి పండుగను జల్పాయిగురి ప్రజలు జరుపుకొనని స్థితి

జల్పాయిగురి, అక్టోబర్ 24 — జల్పాయిగురి ప్రజలు ఈ సంవత్సరం దీపావళి పండుగను జరుపుకొనలేదు. ఇటీవల తీవ్రంగా వరదలు వచ్చి, సర్వనాశనమైన దృష్ట్యా వారు దీపావళిని జరుపుకొనలేదు.

కాళికా దేవతను ఎవరూ పూజించలేదు. టాణసంబాసు కూడా ఎవరూ కాల్చలేదు.

హరియానా కాంగ్రెసులో వివాదాలకు పరిష్కారం

గోవా ఎ. ఐ. సి. సి సమావేశం ముగిసిన పిదప శ్రీ మురార్జీ ప్రకటించే సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 —

హరియానాలో ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ వర్గానికి, శ్రీ భగవత్ దయాళ్‌శర్మ వర్గానికి మధ్య ఏర్పడిన వివాదాలను అంత మొందించడానికి ఒక రాజీ పరిష్కారాన్ని హరియానా వ్యవహారాలకు సంబంధించిన కాంగ్రెసు అధిష్ఠానవర్గం సభ్యుడు శ్రీ మురార్జీదేశాయ్ వచ్చే నెలలో ప్రకటించగలరని తెలుస్తున్నది.

శ్రీ బన్సీలాల్, శ్రీ భగవత్ దయాళ్‌శర్మ శ్రీ మురార్జీ దేశాయ్‌తోను, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్పతోను గత కొద్దిరోజుల కాలంలో వేర్వేరుగా చర్చలు జరిపారు. శ్రీ భగవత్ దయాళ్‌శర్మ విన్న కాంగ్రెసు అధ్యక్షుని కలుసుకొని చర్చలు జరిపారు.

శ్రీ మురార్జీ దేశాయ్‌తో చర్చలు జరిపిన అనంతరం శ్రీ బన్సీలాల్ విన్న కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పను కలుసుకొని, ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్‌ని తిరిగి 27 వ తేదీన కలుసుకొన నున్నట్టు తెలియజేశారు.

హరియానా సి. సి. సి. అధ్యక్షునిగా ఎవరిని నియమించాలా అన్న విషయమై రాజీ పరిష్కారం సూచించడం జరుగుతుంది. వచ్చేనెలలో గోవా ఎ. ఐ. సి. సి. సమావేశం ముగిసిన తరువాత ఈ పరిష్కారాన్ని ప్రకటిస్తారు.

ఈ లోగా కాంగ్రెసు అధిష్ఠానవర్గంతో చర్చలకు ఎట్టి ప్రతినిధివర్గాలను పంపవలదని హరియానా నాయకులిద్దరిని శ్రీ నిజలింగప్ప ఆదేశించినట్టు తెలుస్తున్నది.

మధ్యప్రదేశ్ విధాయక్‌దళ్‌లో సంక్షోభం

జనసంఘం పార్లమెంటరీ బోర్డు పరిశీలన

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 — మధ్యప్రదేశ్ సంయుక్త విధాయక్‌దళ్‌లో ఏర్పడిన సంక్షోభాన్ని గురించి చర్చించడానికి జనసంఘ్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు సమావేశం నేటిఉదయం ఇక్కడ జరగాల్సి వుంది.

మధ్యప్రదేశ్ ఉపముఖ్యమంత్రి శ్రీ వి. కె. వక్లేచా, కె. శా. ప్రేలు ప్రత్యేక ఆహ్వానంపై ఈ సమావేశంలో పాల్గొంటున్నారు.

రాష్ట్రంలో ఇటీవల జరిగిన పరిణామాలను గురించి పార్లమెంటరీబోర్డుకు తెలియచేయడానికి వారిని పిలిపించారు.

రాజమాత విజయరాజె సిందియా, ముఖ్యమంత్రి శ్రీ గోవిందనారాయణ్ సింగ్‌లు ఈ సాయంత్రం ఇక్కడకు రాగలరని అనుకొంటున్నారు.

రాజమాత తోను, ముఖ్యమంత్రితోను చర్చలు జరిపిన తర్వాత మాత్రమే మధ్యప్రదేశ్ మంత్రివర్గంలో జనసంఘం కొనసాగే విషయమై నిర్ణయం గైకొనగలమని పార్టీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

రాజమాత వివరణ

గ్వాలియర్, అక్టోబర్ 24 — సంయుక్త విధాయక్‌దళ్ లోని ఏ పార్టీ కూడా రాష్ట్రంలో మధ్యంతరం ఎన్నికలు జరగాలని వాంఛించడం లేదని, డబ్బు సంకాలాన్ని, శక్తిని వృథాచేయవలసిన అవసరంలేదని, అంతేకాకుండా రాష్ట్రంలో అస్థిర పరిస్థితికావాలని వాంఛించడం లేదని మధ్యప్రదేశ్ సంయుక్త విధాయక్‌దళ్ నాయకురాలు రాజమాత విజయరాజె సిందియా మొన్న సాయంత్రం ఇక్కడి పత్రికలవారితో చెప్పారు.

భవిష్యత్తులో మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించే సమయంలో మంత్రివర్గాన్ని తిరిగి విస్తరించకుండా చేయడానికి తగు కృషి జరగగలదని రాజమాత తెలియజేశారు.

ఫరక్కా బరాజ్ సమస్యపై సెక్రటరీల స్థాయిలో సంప్రతింపులు

—పాకిస్తాన్‌కు అంగీకారమేనట

న్యూఢిల్లీ, అక్టోబర్ 22 —

ఫరక్కా బరాజ్ సమస్యపై సెక్రటరీల స్థాయిలో సమావేశం జరగాలని ఇండియా చేసిన ప్రతిపాదనకు పాకిస్తాన్ నుంచి వచ్చిన సమాధానాన్ని ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు విదేశ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి తెలియజేశారు.

పాకిస్తాన్ నుంచి గత వారాంతంలో సమాధానం ప్రభుత్వానికి అందినది. అయితే పాకిస్తాన్ ఇచ్చిన సమాధానం వ్యవహార స్వభావాలను వివరించడానికి అధికార ప్రతినిధి నిరాకరించారు.

అయితే సెక్రటరీల స్థాయిలో సంప్రతింపులకు పాకిస్తాన్ అంగీకరించినట్టు తెలుస్తున్నది.

గంగానదీ జలాల వినియోగం సమస్యపై సంప్రతింపులు మంత్రుల స్థాయిలో మాత్రమే జరగాలని ఇంతవరకు పాకిస్తాన్ పట్టుబడుతూ వచ్చింది.

"హిందూ" పత్రిక సిబ్బంది వివాదం

ప్రభుత్వం సూచనకు ఉభయపక్షాల అంగీకారం

మద్రాసు, అక్టోబర్ 24 — ఇంగ్లీష్ దినపత్రిక "హిందూ"లో 82 రోజులుగా అమలులో వున్న లాకౌట్‌ను విన్న ఉదయంనుంచి తొలగిస్తూ మేనేజిమెంట్ చేసిన ప్రకటన అమలును నిలుపుదల చేసినట్టు మద్రాసు కార్మిక మంత్రి శ్రీ ఎస్. మాధవన్ విన్న విలేకరులకు చెప్పారు.

మేనేజిమెంట్ ఉద్యోగుల యూనియన్ లేబర్ కమిషనర్ సమక్షాన చర్చలు జరపడానికి అంగీకరించినట్టు కూడా ఆయన తెలియజేశారు

ఈ పరిస్థితి దృష్ట్యా ప్రభుత్వం ఇచ్చిన సలహా ననుసరించి లాకౌట్ తొలగింపును నిలుపుదల చేయడానికి మేనేజిమెంట్ సమ్మతించినట్టు శ్రీ మాధవన్ వెల్లడించారు.

మలబారు ప్రాంతంలో కొత్త ముస్లిం జిల్లాను ఏర్పాటుచేసే ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ 176 మంది జనసంఘం సభ్యుల సంతకాలతో ఒక పిటిషన్‌ను కేరళ అసెంబ్లీకి ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ మహాబల భండారీ అందజేసినట్టు తిరువేంద్రం వార్త.

ప్లాస్టిక్‌తో కారుల నిర్మాణం

జర్మన్ ఇంజనీర్ల ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 — భవిష్యత్తులో కార్లను ప్లాస్టిక్‌తో నిర్మించడం జరగగలదని జర్మనీ ఇంజనీర్లు, రసాయనిక శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

ప్లాస్టిక్ ఆటోమొబైల్స్ రంగంలో సంవత్సరాల తరబడి పరిశోధన పరిశీలించి, మొట్టమొదటి సారిగా ప్లాస్టిక్‌తో "కారు దాడి"ని తయారు చేయడం జరిగింది.

జర్మన్లు తయారు చేసిన ఈ ప్లాస్టిక్‌కు ఉక్కు రేకులకున్న శక్తి వున్నది. అంతే కాకుండా ఉక్కు కంటే సగం భారం బరువు తక్కువ. అంతేకాకుండా ఈ ప్లాస్టిక్‌ను అగ్నిజ్వాలలు అంటుకొనడానికి కూడా వీలుకాకుండా తయారు చేయడం జరిగింది.

మెయిల్ పత్రిక ప్రచురణ తిరిగి ప్రారంభం

మద్రాసు, అక్టోబరు 24 — ఆయిదు రోజులనుంచి ప్రచురణ ఆగిపోయిన మెయిల్ దినపత్రిక మొన్న సాయంత్రం తిరిగి వెలువడింది.

అక్టోబరు 17 వ తేదీన బైదాయింపు సమ్మెచేసిన ప్రెస్ కార్మికులు విన్న తిరిగి పనిలోకి వచ్చారు.

గుంటూరు జిల్లా కాంగ్రెసు సభ్యులు, తూర్పునాయుడుపాలెం సర్పంచ్, శ్రీ ఆంజనేయరు ఇటీవలే కంపెనీ యజమాని శ్రీ దామచర్ల ఆంజనేయులు వుగాకు వ్యాపార అభివృద్ధికై ఈజిప్టు—బీరూట్—లండన్—పారిస్—హంగరీ—బెర్లిన్—మాస్కో విదేశములలో పర్యటించి వచ్చిరి.

వర్గీకృత ప్రకటనలు

పొందండి

జపాన్ మోడల్ అల్‌వర్డ్ 3 బ్యాండ్ల ట్రాన్సిస్టరు రు. 10 లకు నెలసరి వాయిదాలపై పొందండి. ధర రు. 265/—లు.

CAPITAL TRADERS (AJV)
P.B. 1477 Delhi-6

కావలెను

అవసరగడ్డ పి.టి.యం. అప్పర్ ప్రైమరీ స్కూలులో పనిచేయుటకు అర్హత గల గ్రేడ్-2 తెలుగు వండితుడు కావలెను. దరఖాస్తు కరస్పాండెంటుకు పంపుచూడగలరు. కరస్పాండెంటు శ్రీ, ఇ.ఓ. గార్కి ఎంపవలెను.

వివరములకు : జి. జాన్, ప్రధానోపాధ్యాయులు & కరస్పాండెంట్.

వేలము ప్రకటన

ది విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్, విజయవాడ-2.

ఈ బ్యాంకు కాలూకు విల్లీస్ జీపుకారు తే 1.11.68 ది ఉదయము 9.00 గంటలకు బ్యాంకు భవనము వద్ద బహిరంగముగా వేలము ద్వారా అమ్మబడును. వేలం వరకు బ్యాంకులో తెలుసుకొనవచ్చును. కావలసినవారు వేలములో కొనుక్కొనవచ్చును. వేలమునకు ముందుగా కొనదలచినవారు బండిని చూచుకొనవచ్చును.

(సం) ఇ. వి. వి. రాఘవయ్య.
తేది: 19.10.68. ప్రెసిడెంటు.

టెండరు నోటీసు

మేడూరు గ్రామ పంచాయితీ

కృష్ణా జిల్లా, గన్నవరం తాలూకా మేడూరు గ్రామ పంచాయితీకి R. C. C. పైపులు ఈ దిగువన నుదహరించిన సైజులుగల వానిని సప్లయిచేయుటకు సీలువేసిన టెండర్లు ది. 30-10-1968 తేదీ సాయంత్రం 4 గంటలలోపుగ గ్రామ పంచాయితీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగార్కి గాని, వారి అధికారము పొందినవార్కి గాని దాఖలుచేసుకొనవచ్చును. రాబడిన టెండర్లను అదేరోజు సాయంత్రం 4-30 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరవబడును. టెండరు షరతులు పగ్గెరా తెలియగోరువారు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

R. C. C. పైపులవివరం :

(1) 1'-0" డియా. × 6'-0" పొడవు గల పైపులు ప్రతి రెండు పైపులకు ఒక కాలరు చొప్పున 24 Nos.

(2) 1'-6" డియా. × 6'-0" పొడవు గల పైపులు ప్రతి రెండు పైపులకు ఒక కాలరు చొప్పున 10 Nos.

చెల్లించవలసిన డిపాజిటు రు. 50-00

N. B:- R.C.C. పైపులు సప్లయి దారులు మాత్రం ప్రభుత్వమువారిచే ఆమోదింపబడినవారై వుండవలెను. ప్రభుత్వము వారు ఆమోదించినట్లు జారీచేసిన వుత్తర్వుయొక్క నకలు కానీ టెండరుదారుడు సంతకముచేసి టెండరుతోపాటు జతపరచవలెను.

(సం) K. కృష్ణారావు.
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.
18.10.1968.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు (ప్రాజెక్టు విభాగము)
నాగార్జునసాగర్ ప్రాజెక్టు — కుడికాలువ

టెండరు నోటీసు నం. 4/68.69

ఈ దిగువ నుదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు నాగార్జునసాగర్ కాలువల సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరు వారిచే కారెంపూడి గుంటూరుజిల్లా ఆంధ్రప్రదేశ్ వారి ఆఫీసునందు తే 6-12-68 న సాయంత్రం 4 గం. ల వరకు తీసుకొనబడి, అదేరోజు సాయంత్రము 4 గం 30 నిముషములకు తెరువబడును.

వరుస నం.	పని పేరు	యార్నెస్టు మనీ డిపాజిట్ రు లు	ఒక టెండరు ఫారము ఖరీదు, పై	కాలపరిమితి
1) 1.	నాగార్జునసాగర్ కుడికాలువ మై 65 2.643 వద్ద బట్టుడ్సు పైపు అండరు ఎన్నడ కట్టుట	11,700	30.60	18 నెలలు
2.	నాగార్జున సాగర్ కుడి కాలువ మై 72.6.090 వద్ద సూపర్ పాసేజ్ కట్టుట	8,900	30.60	18 నెలలు
3.	నాగార్జునసాగర్ కుడికాలువ మై 73.5 474 నుంచి మై 74 5 474 వరకు త్రవ్వుట	10,000	30.60	18 నెలలు
4.	నాగార్జునసాగర్ కుడి కాలువ మై 74.5 474 నుండి మై 75.5.474 వరకు త్రవ్వుట	12,500	30.60	18 నెలలు
5.	నాగార్జునసాగర్ కుడి కాలువ మై 75.5 474 నుండి మై 76.5.474 వరకు త్రవ్వుట	17,000	30.60	18 నెలలు
6.	నాగార్జునసాగర్ కుడి కాలువ మై 76 5 474 నుండి మై 77.3.144 వరకు త్రవ్వుట	10 000	30 60	18 నెలలు
7.	నాగార్జునసాగర్ కుడి కాలువ మై 77.3.144 నుండి మై 78.3 581 వరకు త్రవ్వుట	15,000	30.60	18 నెలలు
8.	నాగార్జునసాగర్ కుడి కాలువ మై 34.6.72 వద్దవున్న నాగులేరు అక్విడక్టునకు ఇయిలు దానలు త్రవ్వుట	2,900	20.40	6 నెలలు

2. చేసిన పని విలువ నుండి 7½% తదుపరి సెక్యూరిటీ డిపాజిట్టుగా బిల్లుల నుండి పట్టుకొనబడును.
3. టెండరు ఫారములు దరిఖాస్తు తేది 23-11-68 లోపుగా ఎంపవలెను.
4. టెండరు ఫారములు తేది 25-11-68 తరువాత ఆఫీసు పనిచేయు దినములలో ఉదయం 10-30 గంటల నుండి సాయంత్రము 3 గంటల వరకు ఇవ్వబడును.
5. కాంట్రాక్టు ఫారము : లంప్‌సమ్.
6. టెండరు ఫారముల ఖరీదు పే అండ్ అకౌంట్స్ ఆఫీసరు లింగంగుంట్లవారి పేర ఇండియా లేక హైదరాబాదు స్టేట్ బ్యాంకుల బ్రాంచీలో చెల్లించి సదరు డ్రాఫ్టును టెండరు ఫారముల దరిఖాస్తుతో పంపవలెను. ఈ సొమ్ము ఎట్టి పరిస్థితులలోను తిరిగి ఇవ్వబడదు.
7. టెండరు షెడ్యూలు కొనదలచినవారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునందు మొదటి లేక రెండవ తరగతి క్రింద రిజిష్టరు చేయించుకొన్నవారై యుండవలెను. వారి రిజిస్ట్రేషన్ పత్రముల నకళ్ళను టెండరు ఫారముల దరిఖాస్తుతో జతపరచవలెను

వరా : నాగార్జునసాగర్ కాలువల చీఫ్ ఇంజనీరువారి వద్ద రు 50,000 సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించినవారు పైన పేర్కొనబడిన ఎర్నెస్టుమని డిపాజిట్‌ను 2/5 వంతు చొప్పున చెల్లించవచ్చును. 3½/ చొప్పున తదుపరి సెక్యూరిటీ డిపాజిట్ కొరకు బిల్లుల నుండి పట్టుకొనబడును.

సి. కె. లోగనాథన్,
సూపరింటెండింగు ఇంజనీరు. నాగార్జునసాగర్ కాలువల సర్కిలు. కారెంపూడి పల్నాడుతాలూకా. గుంటూరుజిల్లా.

వెనుకబడిన వర్గాలకు విద్యా సదుపాయాలు

బొంబాయి బౌద్ధ సభలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సూచన

బొంబాయి, అక్టోబర్ 23—

వెనుకబడిన వర్గాలు తమ కాళ్ళపై తాము నిలబడేందుకు వీలుగా సాధ్యమైనంత విస్తృత ప్రాతిపదికపై విద్యా సదుపాయాలు కలుగజేయాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు సూచించారు.

రెండు రోజులపాటు జరిగే అఖిల భారత బౌద్ధుల మహాసభకు ఆమె నేడు ప్రారంభోత్సవం చేస్తూ ప్రజల పెదిరికం తొలగింపు స్వతంత్ర భారతదేశం ప్రజల కర్తవ్యమని అన్నారు.

ఈ విషయంలో మత సంబంధమైనవి, లేదా ఇంకా అంశాలకు ఎట్టి కావులేదని ఆమె స్పష్టపరిచారు

వెనుకబడిన ప్రజల సముద్ధరణకు విద్యా సదుపాయాలు కలుగజేయడం తప్పనిసరి అని ప్రధాని అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం విద్యా సదుపాయాలు హెచ్చుగా కలుగజేయడం జరిగిందని, యువకులకు హెచ్చు అవకాశాలు కలుగజేశామని ప్రధాని అన్నారు. అయితే ఇంకా ఎంతో కృషి జరగవలసి వున్నదని ఆమె అన్నారు.

ఎన్నోఏండు సంవత్సరాల క్రితం 2 500ఏండ బుద్ధ జయంతి జరిగిందని, బుద్ధుని సందేశం హింస ద్వారా కాకుండా ప్రేమ సహకారం, స్నేహం ద్వారా విశ్వవ్యాప్తమయిందని ఆమె అన్నారు.

ఇండియా విదేశాంగ విధానం బుద్ధుని సందేశం ప్రాతిపదికపై ఏర్పడిందని అన్నారు.

బుద్ధుడు అవతరించిన జీవితంలో విప్లవం తీసుకువచ్చారని, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడడానికి కొత్త మార్గం చూపించారని ప్రధాని అన్నారు. అదే ప్రేమ, కరుణ, సత్యం అని ఆమె అన్నారు.

ఈ సూత్రాలను ఆధునిక యుగంలో మహాత్మా గాంధి ఆచరణలో పెట్టారని ఆమె వివరించారు. గాంధి శత జయంతి సందర్భంలో ఈ సూత్రాలకు ప్రజలు పునరంకితులు కావాలని ప్రధాని అన్నారు.

థాయిలాండ్ రాయబారి ప్రిన్స్ ప్రేమ్ పురభక్రా ప్రసంగిస్తూ బౌద్ధ మతస్తులకు ఇస్తున్న సదుపాయాలను పేర్కొన్నారు. వారిపట్ల సహనం దృష్టితో వ్యవహరించడాన్ని ఆయన అభినందించారు.

బౌద్ధ మతం స్వీకరించిన ఎక్కువ దేశాల రాయబారులు కూడా ఈ మహాసభకు హాజరయ్యారు.

నవంబర్ 11 న పార్లమెంటు ఎదుట ప్రదర్శనలు

సెంట్రల్ ట్రేడ్‌యూనియన్‌ల నిర్ణయం

జలంధర్, అక్టోబర్ 24 — సెప్టెంబర్ 19 న సమ్మెలో పాల్గొన్న కేంద్ర ప్రభుత్వోద్యోగులు పాతపెన్షనుసరద్దుచేయాలని ప్రభుత్వం గైకొన్ననిర్ణయానికి వ్యతిరేకంగా సంయుక్తంగా ఆందోళన జరపాలని సెంట్రల్ ట్రేడ్ యూనియన్‌లు నిర్ణయించినట్టు అఖిలభారత సంయుక్త కార్యాచరణ మండలి అధ్యక్షుడు, ఎస్. ఎస్. పి చైర్మన్ శ్రీ ఎస్. ఎం. జోషి నిన్న ప్రకటించారు.

సెప్టెంబర్ 19 వ తేదీన ఎరాన్‌కోటలో హోలీసులు కాల్పులు జరిపిన ప్రాంతాన్ని స్వయంగా ఎరిపించే నిమిత్తం శ్రీ జోషి నిన్న ఎరాన్‌కోట వెళుతూ ఇక్కడ కొద్ది సేపు ఆగి, ఎత్తికర వారితో మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలిపారు.

ఢిల్లీలో ఇంద్రప్రస్థ ఎస్టేట్‌లో దోపిడి కాల్పులకు గురైనవారి కుటుంబాలకు ఒక రోజు జీతాన్ని సహాయకరించడానికి సెంట్రల్ ట్రేడ్ యూనియన్‌లు నిర్ణయించినట్టు ఆయన చెప్పారు

కేసులను ఉపసంహరించాలని, తొలగించిన ఉద్యోగులను వెంటనే చేర్చుకొనాలని ఉద్యోగుల డిమాండ్లను రద్దు చేయరాదన్న తమ కొత్త వైఖరి మద్దతుగా నవంబర్ 11వ తేదీన పార్లమెంటు ఎదుట పెద్ద ఎత్తున ప్రదర్శన జరపాలని కూడా నిర్ణయించినట్టు శ్రీ ఎస్. ఎమ్. జోషి వెల్లడించారు

మధ్యప్రదేశ్ లో తిరిగి సంక్షోభం

సంయుక్త విధాయక్ దళ్ మంత్రివర్గం భవితవ్యంపై నేడే తుది నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 23—

మధ్యప్రదేశ్ మంత్రివర్గ భవిష్యత్తు, అధికార సంయుక్త విధాయక్ దళ్‌లోని ప్రధాన భాగస్వామ్య పార్టీల మధ్య రేపు ఇక్కడ జరిగబోయే కీలకమైన చర్చలలో నిర్ణయం జరగనున్నది

మధ్యప్రదేశ్‌లో దళ్ మంత్రివర్గం ఏర్పడి ఇప్పటికి ఎనిమిదు నెలలు అయ్యింది.

శ్రీ డి. ఎస్. మిశ్రా మంత్రివర్గానికి ఈ నెల మొదట్లో, దళ్‌లోని పెద్ద పార్టీ అయిన జనసంఘం నుంచి ప్రమాదం ఏర్పడింది కేంద్ర నాయకత్వంతో సంప్రదించిన తరువాత ఐక్య సంఘటనసుంచి వైదొలగాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించడంతో ఈ ప్రమాదం ఏర్పడింది.

జనసంఘం పార్టీ కేంద్ర పార్లమెంటరీ బోర్డు సమావేశం రేపు ఇక్కడ జరిగి తీరుతుంది అయితే సరిగానే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ వి. కె సక్సేనా శ్రీ కుషాభావ్ ఠాక్రేతో సహా రాష్ట్ర నాయకులతో కేంద్ర నాయకులు ఇష్టాగోష్ఠి సంభాషణలు జరుపుతారు

ఈ సంభాషణల తరువాత, జనసంఘం కేంద్ర నాయకులు శ్రీ జి. ఎస్. సింగ్, గ్వాలియర్ రాజమాతతో చర్చలు జరుపుతారు

సంక్షోభం తొలగి పోతుందని, కాంగ్రెసేతర మంత్రివర్గం మరికొంత కాలం రాష్ట్రంలో కొనసాగవచ్చునని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు

సంయుక్త విధాయక్ దళ్ పని విధానం ఎట్లా, ముఖ్యమంత్రి ఎట్లా జనసంఘం, రాజమాతలు అసంతృప్తి వ్యక్తీకరించినప్పటికీ, రాష్ట్రపతి పాలన ఏర్పడాలనే దానికి ఎవరూ సుముఖంగా లేని విషయాన్ని పరిశీలకులు ఈ సందర్భంలో గుర్తు చేస్తున్నారు.

పరిస్థితిని మెరుగుపరచడానికి ముఖ్యమంత్రి ఇప్పటికే కొన్ని చర్యలు తీసుకున్నారు. విహార సంఘాన్ని ఎరిపుచేసే లక్ష్యంతో ఆయన చర్యలు తీసుకొనడమే కాకుండా, ప్రస్తుత మాజీ మంత్రులపై వచ్చిన అవినీతి అభియోగంపై విచారణ జరపడానికి ఒక సంస్థను ఏర్పాటు చేయడానికి కూడా చర్యలు తీసుకున్నారు.

కార్మిక సంఘం గుర్తింపుకు రహస్య ఓటింగు ఎత్తివేస్తే ప్రవేశపెట్టడానికి కూడా చర్యలు తీసుకున్నారు

శ్రీ సింగ్, శ్రీ సక్సేనా, శ్రీ ఠాక్రే, రాజమాతలు రేపు ఇక్కడకు వస్తున్నారు.

చైనాలో నానాటికి పెరుగుతున్న అరాజకం

పీకింగ్ పత్రిక వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబర్ 24—చైనాలో సాంస్కృతిక విప్లవంవల్ల అరాజకత్వం బాగా ప్రబలినట్టు చైనా పత్రిక వెలడించింది.

సాంస్కృతిక విప్లవం తొలిదశలో మావో నాయకత్వం అప్పగించిన యువకులు ఇప్పుడు భద్రతాదళం ఉద్యోగుల ఆదేశాలను పాటించడానికి తిరస్కరిస్తున్నారు.

ప్రస్తుతం నగరాలలో కార్మికులకు, పల్లె ప్రాంతాలలో రైతులకు మావో ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తున్నది.

క్యాంగ్‌సీ రాష్ట్రంలో పలిన్న ముఠాల మధ్య సంఘర్షణలు పెరిగినవి. క్యాంగ్‌సీ రాష్ట్రానికిచెందిన తిరుగుబాటుదారులుకొందరు కాంటన్‌కు ప్రవాసం వెళ్ళిపోయారు.

ఆంధ్రప్రదేశ్‌లో గ్రోరెల పెంపకం కేంద్రం స్థాపన

సూత్రప్రాయంగా ఢిల్లీ సమ్మతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 — ఆంధ్రప్రదేశ్‌లో గ్రోరెల పెంపకం కేంద్రం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది

ఈ పెంపకం కేంద్రంలో ఆయిదు వేల గ్రోరెలు వుంటాయి. వీటిలో 500 నుంచి వెయ్యి వరకు పొట్టేళ్ళు కూడా వుండవచ్చు.

ఈ గ్రోరెల పెంపకం కేంద్రం నుంచి ఉన్నిని ఎగుమతి చేయడం ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించవచ్చునని అనుకుంటున్నారు.

కేరళ సంయుక్త సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ కె చంద్రశేఖరన్ అక్టోబరు 21వ తేదీన మాట్లాడుతూ, కొత్త మలప్పురం జిల్లాను ఏర్పాటు చేయడం ఉద్దేశం వెనుక బడిన ప్రాంతం అభివృద్ధికి అవకాశాన్ని కల్పించడమేనని వివరించినట్టు వార్తల్ వార్త.

నాలుగవ ప్రణాళికలో చెరకు అభివృద్ధి

137-60 కోట్లు పెట్టుబడి పెట్టాలని కేంద్ర పరిశీలక బృందం సిఫారసు

న్యూఢిల్లీ అక్టోబర్ 24—

నాలుగవ ప్రణాళికా కాలంలో చెరకు అభివృద్ధికి రు 137 60 కోట్ల పెట్టుబడి పెట్టాలని ఆహార, వ్యవసాయ శాఖకు చెందిన పరిశీలక బృందం సిఫారసు చేసింది

చెరకు సాగుబడి ప్రాంతం అభివృద్ధికి రు 150-43 లక్షలను కేటాయించడం నాలుగవ ప్రణాళిక లో అభివృద్ధి కార్యక్రమంలో ప్రత్యేక విశేషం.

1967-68 కాలంలో 988 లక్షల టన్నుల చెరకు ఉత్పత్తి అయినదని. నాలుగవ ప్రణాళికాంతానికి చెరకు ఉత్పత్తి స్థాయి 1100 లక్షల టన్నులకు చేరుకొనగలదని భావిస్తున్నారు.

పదేశాలకు ఎగుమతి చేయడానికి దేశ అంతర్గత అవసరాలకు అందనా వలిన ఉత్పత్తి సరిపోగలదు.

ఉత్పత్తి లక్ష్యాలను చేరుకు ఎడించే ప్రాంతం అభివృద్ధి చేయడం ద్వారా గాకుండా, ఉత్పత్తిని హెచ్చించడం ద్వారా సాధించవలసి వుంది

ప్రజల జీవన పరిస్థితులలో వచ్చిన అభివృద్ధి జీవన ప్రమాణాల పెరుగుదలనుబట్టి చూస్తే నాలుగవ ప్రణాళిక అంతానికి ఎంపదార తలసరివినియోగం 7.5 కిలోలు, బెల్లం 12 కిలోలు, అందసారి ఒక కిలో వుండగలదని అందనా వేశారు.

చెరకు సాగుబడిలో అధునిక శాస్త్రీయ పద్ధతులను అవలంబించడం ద్వారా చెరకు ఉత్పత్తిని హెచ్చించాలని సూచించడం జరిగింది

నిర్ణీత లక్ష్యాల సాధనకు 11 అంశాల అభివృద్ధి కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది

చెరకుపై పెట్టబడి పెట్టాలని సిఫారసు చేసిన రు. 137.60 కోట్లలో రు 117 19 కోట్లు చిన్నతరహా నీటిపనుల కల్పనకు రు 93 75 కోట్లు బుణాల మంజూరుకు, 23 43 కోట్లను రాష్ట్రాలకు సబ్సిడీగా ఇవ్వడానికి కేటాయించాలని కూడా సిఫారసు చేశారు.

కాంగ్రెసు మహాసభ

వచ్చే జనవరిలో అంబాలాలో జరిగే సూచన

చండీఘర్, అక్టోబర్ 24— వచ్చే కాంగ్రెసు మహాసభ అంబాలాలో జనవరి మొదటి వారంలో జరగవచ్చు

ఈ విషయం నేడిక్కడ హర్యానా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ వెల్లడించారు. హిస్సారీలో కాంగ్రెసు ప్రతినిధులకు తగిన వసతి సదుపాయాలు కలుగజేయడం కష్టమని, అందుచేత అంబాలాకు మార్చడం జరిగినదని ఆయన వివరించారు

నెల్లూరులో గాంధీ మంటపం

పి-చాలని రోటరీ క్లబ్బుకు డి. ఆర్. ఓ. సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు అక్టోబరు 24 — జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ వి చంద్రమౌళి నెల్లూరులో గాంధీ మంటపం నిర్మించాలని ఎట్టణరోటరీ క్లబ్బువారికి విజ్ఞప్తి చేశారు

గాంధి ఒకటో రెండుసార్లు నెల్లూరు ఎట్టణాన్ని సందర్శించారని, ఇటువంటి చోట గాంధి స్మారక కేంద్రం నిర్మించవలసిన అవసరం వున్నదని ఆయన వివరించారు.

క్లబ్బు ఆవరణలో జరిగిన ఎట్టణ రోటరీ క్లబ్బు సమావేశంలో ఆయన ప్రసంగించారు.

కలెక్టర్ ఆఫీసువద్ద పిల్లలపార్కు నిర్మించవలని ఆయన క్లబ్బువారిని కోరారు.

విద్యార్థులకొరకు రోటరీ క్లబ్బు చేసిన సేవలకు ధన్యవాదాలు సమర్పిస్తూ, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కుమారి శివగామి ప్రసంగించారు.

శ్రీ విశ్వనాథం వందనసమర్పణ కావించారు.

ఇండియాలో అంతర్భాగంగా కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి

కేంద్ర నాయకులతో శ్రీ జయప్రకాశ్ చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 23—

ఇండియన్ యూనియన్‌లో అంతర్భాగంగా కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి ఇవ్వాలనే తన ప్రతిపాదన విషయం గురించి సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కేంద్ర నాయకులతో చర్చలు జరిపారు

శ్రీ నారాయణ్ ప్రధాన మంత్రిని, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పను నిన్న కలుసుకొని చర్చలు జరిపారు. నేడు హోం శాఖ మంత్రి శ్రీ చవాన్‌తోను, ఆహార వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్‌తోను నేడు విడివిడిగా చర్చలు జరిపారు.

ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్‌ని కలుసుకున్న తరువాత, 25 వ తేదీన శ్రీ నిజలింగప్పను తిరిగి కలుసుకొని చర్చలు జరుపుతారు.

పుష్కర సమయంలో ఉద్యోగుల సేవలు

వారికి వీడ్కోలు చెబుతూ విజయవాడలో జిల్లాకలెక్టరు శ్రీ శాస్త్రి ప్రశంసలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 24—12 రోజులపాటు పుష్కర కార్యక్రమాలలో విధి విరామం లేకుండా పాల్గొన్న వివిధ జిల్లాలకు చెందిన పోలీసు, ఆరోగ్య, పారిశుద్ధ్య రెవిన్యూ, పి. డబ్ల్యు, డిపార్టుమెంటులకు చెందిన ఉద్యోగులకు నిన్న సాయంత్రం పుష్కరకమిటీ అధ్యక్షులు శ్రీ సి. ఎస్. శాస్త్రి అధ్యక్షతన వీడ్కోలు సభ జరిగినది.

పుష్కర కమిటీ కార్యదర్శి శ్రీ మాధవరావు పుష్కరం 12 రోజులలోను జరిగిన వివిధ కార్యక్రమాలను వివరించి, జయప్రదంగా నిర్వహించిన వివిధ శాఖలకు చెందిన అధికారులను వారినిబ్బంది సేవలను ప్రశంసించారు.

తూర్పుగోదావరి డిప్యూటీ పోలీస్ ఇనస్పెక్టర్ జనరల్ శ్రీ అబ్దుస్ సలామ్ ఖాన్ ప్రసంగిస్తూ గోదావరి పుష్కరాలలో జరిగిన లోటుపాటులను కృష్ణా పుష్కరాలలో సవరించుకొనడం జరిగినదని అన్నారు.

పుష్కరం రద్దీరోజులలో ట్రాఫిక్ నిబంధనలను అమలుజరపడం ఒక సమస్యగా పరిణమించినదని, అనుదినం పట్టణంలో ఇరుకిదంగా ట్రాఫిక్ నియమాలను పాటిస్తే బాగుంటుందని జిల్లా డి. ఎస్. పి. సూచన చేశారని అన్నారు. కనీసం 150 మంది రక్షక భటులను నూతనంగా నియమిస్తేకాని ట్రాఫిక్ రద్దీని అరికట్టడం కష్టమనిఆయన తెలియజేశారు.

కలెక్టరు శ్రీ శాస్త్రి, పుష్కర కమిటీ కార్యదర్శి శ్రీ మాధవరావు, డి. ఎస్. పి. శ్రీ ఆర్. ప్రభాకరరావు ప్రభృతులు పుష్కర సమయంలో చేసిన సేవలను ఆయన ప్రశంసించారు.

కలెక్టరు శ్రీ శాస్త్రి ప్రసంగిస్తూ వివిధ శాఖలకు చెందిన సిబ్బంది రాత్రింబవళ్లు, నిద్రహారాలు విడనాడి కృషి చేయడంవల్లనే పుష్కరాల సమయంలో ఎట్టి అవాంతరాలు జరగకుండా జయప్రదంగా నిర్వహించడం జరిగినదని అన్నారు. యాత్రికులు ఎట్టణ పౌరులు, అధికారులలో సహకరించినందుకు ఆయన అభినందించారు.

సమావేశానికి సబ్ కలెక్టరు శ్రీ సి. వి. రావు, సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ గోపాలన్, హోంగార్డు సూపరింటెండెంటు శ్రీ రామారావు తదితర ఉన్నతోద్యోగులు హాజరయ్యారు.

లోటుపాటు తేనేటి విందు ఏర్పాటు చేశారు.

కేంద్ర హోమియోపతిక్ పరిశోధనా కేంద్రం

నాల్గవ ప్రణాళికా కాలంలో ప్రారంభించ తలపెట్టినట్టు కేంద్ర మంత్రి వెల్లడి

అలహాబాద్, అక్టోబరు 21—

నాల్గవ పంచవర్ష ప్రణాళికా కాలంలో కేంద్ర హోమియోపతిక్ పరిశోధనా కేంద్రాన్ని ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం తలపెట్టినట్టు కేంద్ర ఆరోగ్య శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బి ఎస్. మూర్తి నేడిక్కడ వెల్లడించారు

ఉత్తర ప్రదేశ్ హోమియోపతిక్ సంఘం అలహాబాద్‌శాఖఆధ్వర్యాన ఏర్పాటు చేసిన రెండు రోజులపాటు జరిగే రాష్ట్ర హోమియోపతిక్ సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ మూర్తి ఈ విషయం వెల్లడించారు.

హోమియోపతిక్ విధానం, మందుల అభివృద్ధిని ఎరిశోధన చేసే కార్యక్రమాన్ని కేంద్ర హోమియోపతిక్ ఎరిశోధనా సంస్థ చేపడుతుందని, ఇది కార్యక్రమాన్ని అమలు జరుపుతున్న విదేశీ సంస్థల సహకారంతో ఈకార్యక్రమం కొనసాగిస్తామని కూడా ఆయన చెప్పారు.

జనాభా పెరుగుదలను అరికట్టడానికి పిటుంబ నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని. ఈ ముఖ్యమైన బాధ్యతా నిర్వహణలో హోమియోపతి వైద్యులు సర్వసాధనాలను ఉపయోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినదని కూడా ఆయన చెప్పారు

ఈ సమస్యను గురించి సదస్సు చర్చిస్తున్నందుకు తన హర్షాన్ని వెలిబుచ్చారు.

హోమియోపతిలో డిప్లమో కోర్సులతో పాటు డిగ్రీ కోర్సులు కూడా అవసరమని ప్రభుత్వం అభిప్రాయపడుతున్నట్టు కూడా ఆయన చెప్పారు

వీ-సంత్ త్వరలో హోమియోపతిలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సు ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం తలపెట్టినట్టు కూడా ఆయన వెల్లడించారు.

దేశీయ వైద్య విద్య అభివృద్ధికి కృషి

కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి వివరణ

న్యూఢిల్లీ అక్టోబరు 23 —

స్వాతంత్ర్యం వచ్చిననాటినుంచి ఆయుర్వేదంవంటి దేశీయ వైద్య విధానాలను పునరుజ్జీవింప చేయడానికి, వినియోగంలోకి తేవడానికి ప్రభుత్వం కృషి చేస్తూనే వున్నదని కేంద్ర ఆరోగ్యశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి మున్న గురువారం ఇక్కడ అన్నారు.

దన్వంతరి జయంతి సందర్భంగా మాట్లాడుతూర్వరలో ఆయుర్వేద వైద్య విద్యా ఎరిశోధనకు భారతీయ వైద్య పరిశోధన సంస్థను ఒక దానికి నెలకొల్పడం జరుగుతుందని ఆయన అన్నారు.

దేశీయ వైద్య విధానం అభివృద్ధికి తీసుకొన్న కొన్ని కార్యక్రమాలలో ఔషధ ప్రాశస్త్యంగల మొక్కలు, మూలికల సర్వే ఆయుర్వేద, యునాని ఔషధాల తయారీ సూత్రాలు, ప్రమాణాల నిర్ధారణ మున్నగునవి వుండగలవని ఆయన అన్నారు.

హైదరాబాద్, అక్టోబర్ 24 — నగరంలో ప్రసిద్ధి శిశువైద్య నిపుణులు డాక్టర్ హెచ్. వి. సుందర్ మూడవసారి గౌరవ మేజస్ట్రేటుగా నియమితులయారు.

తమిళనాడ్‌లో దేవాలయాల పునరుద్ధరణకు ప్రసంద వైజ్ఞానిక సమితి పూనుకొనే విషయమై ప్రస్తుతం పారిస్‌లో సమావేశమైవున్న ఆ సమితి వర్తించగలదని మద్రాసు వార్త.

కేరళ పంచాయతీల మంత్రి శ్రీ అహ్మద్ కురుక్కాల్ మృతి

మంజేరి, అక్టోబర్ 24—కేరళ రాష్ట్ర పంచాయతీలు, పశ్యశాఖ మంత్రి శ్రీ ఎం. సి. ఎం. అహ్మద్ కురుక్కాల్ నేడిక్కడ తన స్వగృహంలో మరణించారు.

ఆయన కాలేయానికి సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నారు

శ్రీ అహ్మద్ కురుక్కాల్ వయస్సు 48 సంవత్సరాలు, ఆయనకు తండ్రి, భార్య, నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు వున్నారు

ప్రధాని పరిశీలన

(1 వ పేజీ తరువాయి)

నేటి ఉదయం ఇక్కడనుంచి ప్రత్యేక విమానంలో బగ్‌డోగ్రా (వెస్ట్ బెంగాల్) బయలుదేరారు.

ప్రధాని ఎదుట 300 మంది ప్రదర్శన

పోలీసులపై రాళ్ళ వర్షం

జాల్పాయ్‌గురి, అక్టోబరు 24 — ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి. రాష్ట్ర గవర్నరు శ్రీ ధర్మవీర్ ఇక్కడ జరచేసిన అడిషనల్ కమిషనర్స్ బంగా ఎదుట నేటి మధ్యాహ్నానికి ముందు సుమారు మూడు వందల మంది ప్రదర్శన చేశారు.

ప్రదర్శకులు రాళ్ళు విసరడంమూలంగా అనేకమంది పోలీసులు, అందులో కొంత మందికి తీవ్రంగా, గాయాలు తగిలాయి ఒక పోలీసు పరిస్థితి ఆందోళనకరంగా వుందని చెప్పబడుతున్నది

పరద ముంపుకు గురైన ప్రాంతాలలో పర్యటించడానికి ప్రధాని నేడు ఇక్కడకు వచ్చారు.

ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు లేశికగా లాఠీ ఛార్జి చేశారు. అయినప్పటికీ, ప్రదర్శకులు బలవంతంగా కమిషనర్స్ కార్యాలయం ఆవరణలోకి ప్రవేశించారు.

కొంతకష్టంమీద ప్రధాని గవర్నరుతో కలసి తరువాత బంగా నుంచి బయలుదేరి మెక్లిగంజ్ వెళ్ళారు.

ఎక్సైజు సుంకం ద్వారా ఆదాయం

నాలుగు కోట్లు పెరిగినట్టు రాష్ట్ర మంత్రి వివరణ

హైదరాబాద్, అక్టోబరు 24—

ఎక్సైజు పన్నువలన రాష్ట్ర ప్రభుత్వానికి దాదాపు 16 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందని. ఈ రెండు సంవత్సరాలలో ఈ ఆదాయం నాలుగు కోట్ల రూపాయలు పెరిగిందని రాష్ట్ర ఎక్సైజుశాఖ మంత్రి శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు నేడిక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు

క్రితం సంవత్సరం 90 లక్షల రూపాయలు. ఈ సంవత్సరం రెండు కోట్ల రూపాయలు ఆదనంగా వచ్చినట్టు ఆయన తెలియజేశారు.

ఏటా 25 లక్షల రూపాయలు ఆదాయం వస్తున్న నారాయణగూడా, కామారెడ్డి సారా ఉత్పత్తి దుకాణాలను బోధన్ చక్కెర ఫ్యాక్టరీ యాజమాన్యానికి కౌలు కివ్వాలని ప్రభుత్వం తలపెట్టినట్టు కూడా ఆయన చెప్పారు.

తీపి కల్లు వలన ప్రతి సంవత్సరం కోట్ల్నర రూపాయల ఆదాయం గాక, ఈ సంవత్సరం అదనంగ 20 లక్షల రూపాయలు వచ్చినట్టు కూడా ఆయన వివరించారు. హైదరాబాద్‌లో 23, సికింద్రాబాద్‌లో 17 విదేశీ సారా అమ్మే దుకాణాలు వున్నాయని, కొత్తగా మూడు దుకాణాలు పెట్టారని మంత్రి తెలియజేశారు.

జిల్లాలలో టోకు ఏజంట్ల సంఖ్య కూడా పెరిగినట్టు శ్రీ సత్యనారాయణరావు తెలియజేశారు.

ప్రొహిబిషన్ అధికారుల లంచగొండితనం

రాష్ట్రంలో ఆరుగురి అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 24 — లంచం తీసుకుంటూవుండగా తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురంవద్ద మద్యనిషేధ శాఖ గార్డు శ్రీ మద్దా వెంకటరాజును నేరనిరోధక శాఖవారు పట్టుకున్నారు.

నలభై రూపాయలు లంచం పుచ్చుకుంటూ వుండగా అతనిని అరెస్టు చేసి, తరువాత స్వంత జామీనుపై విడుదల చేశారు. కేసు రిజిష్టరుచేసి దర్యాప్తు చేస్తున్నారు

తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం ప్రొహిబిషన్ చెక్ ఆఫీసర్ శ్రీ ఎం హెచ్. ఖాన్‌ను లంచం పుచ్చుకుంటూ వుండగా అక్టోబరు 15 వ తేదీన పట్టుకున్నారు గార్డు పాలేశ్వరరావు ద్వారా వందరూపాయలు పుచ్చుకుంటూవుండగా ఇద్దరిని నేర నిరోధక శాఖాధికారికారులు పట్టుకున్నారు. అరెస్టు చేసి, స్వంత జామీనుపై విడిచిపెట్టారు.

సంద్యాలలో కూడా ముగ్గురు ప్రొహిబిషన్ అధికారులను లంచం తీసుకుంటూ వుండగా నేర నిరోధక శాఖాధికారులు అక్టోబరు 14 వ తేదీన అరెసు చేసి స్వంత జామీనుపై విడుదల చేశారు.

రెండు పట్టణాలలో కర్ఫ్యూ విధింపు

ఇజ్రాయెల్ చర్య

టెల్‌అవీవ్, అక్టోబరు 24— ఇజ్రాయెల్ ఆక్రమిత జోర్డాన్ భూభాగంలోని నబ్లస్, జనిన్ పట్టణాలలో కర్ఫ్యూ విధించారు

అరబ్ విద్యార్థులకు వర్తించే విద్యా కర్ఫ్యూ విధించడం జరిగింది.

నాలుగు సంవత్సరాలలో విద్యుచ్ఛక్తి స్తంభాల నిర్మాణం

("ఆంధ్రజ్యోతి విలేకరి)

నంద్యాల, అక్టోబరు 24 — స్థానిక బనగానపల్లె ఆవరణంలో మూడు లక్షల రూపాయల వ్యయంతో పి. ఎస్. సి. సి. స్తంభాలు తయారుచేయడానికి కావలసిన నాలుగు షెడ్‌లు పూర్తయిన ఒక షెడ్‌కు అనంతపురం మాడర్నిటీ ఇంజనీరింగ్ ఇంజనీరు శ్రీ టి కృష్ణదాస్ ప్రారంభోత్సవం చేశారు

స్థానిక డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు శ్రీ వి భాస్కరరావు పనిపేకను సమీక్షించారు.

"నాలుగు షెడ్‌ల నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు వ్యయం కాగలదు. ఒక్కొక్క షెడ్ పొడవు 36 అడుగులు. ఎరిగోజు 90 పి ఎస్. సి సి. స్తంభాలను నిర్మించవచ్చు సంవత్సరానికి ఎది వేల స్తంభాలు తయారుకాగలవు ఆర్. సి. సి. స్తంభాలతో పోల్చితే, ప్రతి స్తంభానికి 25 రూపాయలు మిగులగలవు ప్రతి సంవత్సరం రెండున్నరలక్షలు పొదుపుకాగలవు ఈ స్తంభాలు ఎండు తిక్కువ, ఎక్కువ కాలం మన్నగలవు" అని ఆయన తెలియజేశారు.

శ్రీయుత సుంకన్న వందనసమర్పణం చేశారు.

నెల్లూరుమున్సిపాలిటీ కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు అక్టోబరు 24— నెల్లూరు మునిసిపాలిటీ కార్యవర్గ సభ్యులుగా ఈ క్రింది వారు ఎన్నికయారు మునిసిపల్ చైర్మన్ శ్రీ అనం వెంకటరెడ్డి ఎన్నికలను నిర్వహించారు.

శ్రీయుతులు పట్టా బలరామరెడ్డి, పోలు నారాయణరావు దొంతంశెట్టి కన్నయ్య, డాక్టర్ జె ఈశ్వరయ్య, ఎస్. దంగిరాయ శెట్టి ఆర్. దేవదానం, పి. వి. నరసింహం

మునిసిపల్ చైర్మన్ శ్రీ వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ శ్రీ మహమ్మద్ హైదరీ కార్యవర్గం ఎన్నికపిషియా సభ్యులుగా ఘటాలు.

మైనారు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అక్టోబరు 23న ఒక ప్రకటన చేస్తూ పార్టీ నుంచి శ్రీ బి డి జేటి శ్రీ కె. కె పెట్టి చేసిన రాజీనామాలను ఆమోదించినట్టు తెలియజేసింది

'నల్లరేగడి భూములకు కూడా ప్రత్యేక అభివృద్ధి పథకం'

అనంతపురంజిల్లా డెవలప్‌మెంట్ బోర్డుకు కళ్యాణదుర్గంలో సమితి అధ్యక్షుని సూచన

అధిక వర్షపాతంకోసం మన్నో కాలంలోవలె వృక్షసంపదను పెంచవలెనని పరిషత్తు అధ్యక్షుని విజ్ఞప్తి

కళ్యాణదుర్గం, అక్టోబరు 24— నల్లరేగడి భూముల అభివృద్ధికి కూడా పథకాన్ని చేపట్టవలెనని మొన్న ఇక్కడ అనంతపురం జిల్లా డెవలప్‌మెంట్ బోర్డుకు సమితి అధ్యక్షులు శ్రీ పి రామేశ్వరరెడ్డి సూచించారు

కళ్యాణదుర్గం సమితి, అనంతపురం జిల్లా అభివృద్ధి మండలి సంయుక్త సమావేశం సందర్భంగా, పరిషత్తు చెయిర్మన్ శ్రీ టి. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, టూరర్సు కాష్టజ్జులు ఇటీవల కళ్యాణదుర్గం ప్రాంతాన్ని పరిశీలించి ఇక్కడ భూమిలో నీటి వనరులు రామరాసు మరింత మృగ్యమై నీటిపద్దతి కలిగే ప్రమాదం కలదు కనుక ఎద్దడి నివారణకై వృక్షసంపదను ఎక్కువ చేసి అధికవర్షపాతం కోసం కృషి చేయవలెనని అభిప్రాయం వెలిబుచ్చారని వెంటనే అలా చేయవలెనని విజ్ఞప్తి చేశారు

మామిడి, చింత, మొదలయిన చెట్లను 'కలెక్టరు మన్నో' కాలం నాటివలె ఐ ఐదు టూములలో, పంచాయతీ పోరంబోకులలో పెంచవలెనని, ఇందుకు ప్రాంతీయాభివృద్ధి పథకాన్ని అమలుపరచవలెనని ఆయన కోరారు.

జిల్లా కలెక్టరు శ్రీ దిబ్లిజ్ అరోరా సమితిలో 'బరీడ్' పథకం కింద జరిగిన కృషిని సమీక్షిస్తూ ప్రస్తుత రబీలో జలధారగంగా అన్ని పొలాలలో నీ.టి. 29 కొత్తరకం వరి వంగడాన్ని విరివిగా వాడవలెనని, పెద్ద ఆయకట్టుగల అన్ని క్షేత్రాలను ఉద్యోగులు వెంటనే సందర్శించి, ఈ పద్ధతిని రైతులకు వివరించవలెనని చెప్పారు.

జిల్లాపరిషత్తు కార్యదర్శి శ్రీ జె. ఆంజనేయులు ప్రాంతీయ అభివృద్ధి పథకం రానున్న మూడు నెలల కాలంలో సిద్ధమవుతుందని, తద్వారా అవసరమైనంత ఋణ సహాయం లభిస్తుందని వివరించారు.

హైబ్రిడ్‌రకంపై ఆసక్తిని సబ్సిడీరకాలకు సరఫరా చేయవలెనని, "రిగ్గు"ల రిపేరు, నిర్వహణకు ఏర్పాట్లు చేయవలెనని, అందుకు అవసరమయిన శిక్షణను కూడా ఇవ్వవలెనని, కరవు పనులను మరికొంత కాలం కొనసాగించవలెనని శ్రీ రామేశ్వరరెడ్డి అభ్యర్థించారు.

జిల్లా పరిశ్రమల శాఖాధికారి శ్రీ ప్రసాదరావు తోళ్ళ పథకం వివరాలను తెలిపారు. సమితి సభ్యులు శ్రీ ఎం. ఆంజనేయులురెడ్డి రిగ్గులను వేద్యవు బావులను త్రవ్వడానికి కూడా కేటాయించవలెనని కోరారు.

సభ్యులు సర్వశ్రీ టి. హనుమంతరెడ్డి, వి. సత్యనారాయణ చౌదరి, కె. వెంకటరమణన్న కాలంనాటి ఆధారం గల గ్రామాలలో "రబీ" పంట కాలాన ప్రత్యేక కృషి చేయవలెనన్నారు. శ్రీ తిమ్మప్ప అమృదవు పంటకు పట్టిన "నామూల పురుగు"ను నివారించడానికి నివుణుల సహాయాన్ని అర్థించారు.

పెదపూర సమితిలో కుటుంబ నియంత్రణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయపురి, అక్టోబరు 24— కుటుంబ నియంత్రణ పక్షోత్సవం సందర్భంగా పెదపూర పంచాయతి సమితి ఆధ్వర్యాన పెదపూర, గ్రామరం, వెంటామపురం గ్రామాలలో కుటుంబ నియంత్రణ శిబిరాలను నెలకొల్పి 54 మందికి వేసక్టమీ ఆపరేషన్లు చేశారు. ఈ శిబిరాలు నెలకొల్పడంలో పెదపూర సమితి ప్రెసిడెంటు శ్రీ కె. నారాయణరెడ్డి బి. డి. ఓ. శ్రీ కమలాకర్ మిత్రా కృషిచేశారు.

వేసక్టమీ ఆపరేషన్లను డాక్టరు ఎం.డి. నయమతుల్లా, డాక్టరు కృష్ణారెడ్డి నిర్వహించారు.

స్కూలు హెడ్మాష్టరు శ్రీనరసింహారెడ్డి, వి. ఎల్. డబ్లు. శ్రీ సంజీవరావు సహకరించారు.

పెనుమదం

పెనుమదం, అక్టోబరు 24— పంచాయతీ కార్యాలయంలో మూడు రోజులపాటు కుటుంబ నియంత్రణ శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా కుటుంబ నియంత్రణాధికారి డాక్టరు జి. వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో జిల్లా మొబైల్ సర్జికల్ యూనిట్ డాక్టరు శ్రీజి. రామకృష్ణ, లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన డాక్టరు డి. జయరాజు, వారి సిబ్బంది, పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, సిబ్బంది సహకారంతో 35 మందికి వేసక్టమీ ఆపరేషన్లు చేశారు.

శ్రీ గిడుగు సీతాపతి సహస్రమాస జయంతి

హైదరాబాద్, అక్టోబరు 24— త్వరలో జరగనున్న ప్రపంచ ఆంధ్ర మహాసభ పన్నాహక సంఘం కన్వీనర్ శ్రీ డి. విశ్వేశ్వరరావు, ప్రసిద్ధ తెలుగు పండితులు, భాషాపరిశోధకులు, రచయిత, నటుడు కళాప్రపూర్ణ శ్రీ గిడుగు వెంకట సీతాపతి సహస్రమాస జయంతి ప్రభుత్వం ఆధ్వర్యాన హైదరాబాద్‌లో ఘనంగా జరపాలని, ఇందుకోసం ప్రతినిధుల కమిటీ ఏర్పాటుచేయాలని విజ్ఞప్తిచేస్తూ రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి.వి నరసింహారావుకు ఒక మెమొరాండం సమర్పించారు.

కుట్టుపని కేంద్రం

పేటేరులో ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రేపల్లె, అక్టోబరు 24— ఇటీవల పేటేరు శ్రీ అగ్గిహోత్రం సత్యనారాయణ గృహంలో పంచాయతీ సర్పంచ్ శ్రీ నారాయణం లక్ష్మీనరసింహారావు అధ్యక్షతన మహిళామండలి సమావేశం జరిగినది.

కుట్టుపని కేంద్రానికి పట్టణ మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి వేదాంతం లక్ష్మీదుర్గా ఐ ప్రారంభోత్సవం చేశారు.

సమితి ముఖ్యసేవిక శ్రీమతి వి. అన్నపూర్ణదేవి శ్రీ సంక్షేమాన్ని గురించి ఉపన్యసించారు. డాక్టరు అంబికాదేవి, శ్రీమతులు పై. ఈశ్వరమ్మ, నాగేశ్వరమ్మ, కమలమ్మ, శ్రీయుతులు తుమ్మపూడి బ్రహ్మానందరావు, సత్యనారాయణ, ఎ. మురళీకృష్ణ మహిళామండలి అవసరాలను, అభ్యున్నతిని వివరించారు.

మహిళా మండలి నూతన కార్యవర్గానికి శ్రీమతి అగ్నిహోత్రం కమలవల్లి కార్యదర్శి అధ్యక్షులు. తిరుపతి కోట్యేశ్వరమ్మ ఉపాధ్యక్షురాలు. అగ్నిహోత్రం సద్యావతీదేవి కార్యదర్శి జి. రాజలక్ష్మి సహాయ కార్యదర్శిని, ఎ. ఇందిరాదేవిని కోశాధికారిగా ఎన్నుకొన్నారు.

వస్త్ర విక్రేతల సంఘం

రేపల్లె, అక్టోబరు 24— క్లాత్ మర్చంట్సు అసోసియేషన్ కార్యవర్గం ఇటీవల స్థానిక శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి సత్రంలో సమావేశమై ఈ కింది వారిని కొత్త కార్యవర్గానికి ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ బొల్లిశెట్టి శేషావతారం, ఉపాధ్యక్షులు: శ్రీ అంకిశెట్టి నాగబ్రహ్మణం. కార్యదర్శి: శ్రీ అవ్వారు వెంకట్రామయ్య, సహాయ కార్యదర్శి: శ్రీ మాజేటి సాంబశివరావు.

సభ్యులు: శ్రీయుతులు నంబూరి శీతారామయ్య, భృగుమళ లక్ష్మీనారాయణరావు, నాళం బాలగురువారావు, యెడూరి కోటేశ్వరరావు, కవుతరపు శంకరరావు.

సజ్జావారిపాలెంలో విద్యుద్దీపాల ప్రారంభోత్సవం

రేపల్లె, అక్టోబరు 2— సజ్జావారి పాలెంలో విద్యుద్దీపాలకు ఇటీవల గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం ప్రారంభోత్సవం చేశారు.

సభకు కాసనసభ్యులు శ్రీ అనగాని భగవంతరావు అధ్యక్షత వహించారు.

చివరిలో పంచాయతీ సర్పంచ్ శ్రీ బొప్పన కృష్ణమూర్తి వందన సమర్పణతో సభ ముగిసినది.

రెండు లక్షల విలువగల బాణసంచా

హైదరాబాద్ సూపర్ బజారులో అమ్మకం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 24— ఇక్కడి సూపర్ బజారులో రెండు లక్షల విలువగల బాణసంచా అమ్మకం జరిగినట్టు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పురుషోత్తమ నాయుడు వెల్లడించారు.

మొదట ఒక లక్ష రూపాయల వస్తువులు అమ్మకం జరుగుతుందని అనుకోగా ఆఖరి రోజున విపరీతమైన గిరాకీవల్ల బాణసంచా పూర్తిగా అయిపోయింది.

సూపర్ బజారుకు వున్న తక్కిన రెండు బ్రాంచీలలో కూడా 1.20 లక్షల బాణసంచా అమ్ముడయినట్టు శ్రీ నాయుడు చెప్పారు

కొత్తగూడెంలో బాణసంచా దుకాణం దగ్ధం

కొత్తగూడెం, అక్టోబరు 24— మొన్న రాత్రి తొమ్మిది గంటలకు ఇక్కడి స్టేషను రోడ్డులో దీపావళి మందుల సామానుల కొట్టులో ఒక కొట్టుకు అగ్ని ప్రమాదం సంభవించి ఆ దుకాణం పూర్తిగా దగ్ధమయినది.

మొత్తం రెండు వేల రూపాయల వరకు నష్టమయినట్టు అందనా వేశారు.

ఈ బాణసంచా దుకాణంలో అమ్మకం సగము కూడా మంటలలో ఉండిపోయినది.

ప్రమాదం పెద్దదయినా ఎవరికీ అపాయం జరగలేదు.

ఎవరో కాల్చివేసిన టపాకాయ దుకాణంలో పడడంవల్ల ఆ కొట్టులోని సామాను పేలిపోయి పూర్తిగా తగులబడినదని తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సీతానగరంలో పుష్కరం ఏర్పాట్ల పరిశీలనకు వచ్చినప్పుడు ఆయనకు స్వాగత మిచ్చిన గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ ఎం వెంకటరత్నం ఎస్ పి శ్రీ జి హనుమంత నాయుడు కాసనసభ్యుడు శ్రీ తులాబందుల నాగేశ్వరరావు శ్రీ జి ఎస్ రాజు ప్రభృతులు

పల్లెలు-బస్తీలు

కొవ్వూరు ఇక్కడి బ్రాంచి లైబ్రరీ ఆవరణలో రీడర్సు అసోసియేషన్ ఆధ్వర్యాన ప్రాచీన సాహిత్యం అనే విషయంగురించి వాదాతనిధి జరిగినది. కోవరేటివ్ సెంట్రల్ బ్యాంకి సెక్రటరీ శ్రీ టి. వి. ఎల్ నరసింహారావు సభకు అధ్యక్షత వహించారు. లైబ్రేరియన్ శ్రీ ఎస్. లాల్ అహ్మద్ సభను ప్రారంభించారు. సర్వశ్రీ పాలకోడేటి జగన్నాథరావు, బి. రామబ్రహ్మం, ఎం. ఎస్. శర్మ, ఆర్ ఎస్. భగవాన్లు, జయసూర్య, కోవెల్లె రామారావు సభలో ప్రసంగించారు. రీడర్సు అసోసియేషన్ ప్రెసిడెంటు శ్రీ శివుడు సత్యనారాయణ వందన సమర్పణతో సభ ముగిసింది.

ఆత్కూరు : కృష్ణాజిల్లా ఆత్కూరులోని పరిషత్ హైస్కూలులో ఇటీవల డి. ఇ. ఓ. శ్రీ వెంకటస్వామి అధ్యక్షతన రాష్ట్రపతి బహుమతి గ్రహీత శ్రీ కొడాలి వెంకట సుబ్బారావును, కాసనమండలి సభ్యులు శ్రీ కొల్లూరి కోటేశ్వరరావును సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ అన్నే వెంకటప్పయ్య స్వాగతోపన్యాసం చేశారు. సర్వశ్రీ పి. వెంకయ్య, కె. సూర్యనారాయణ, రమీజా బేగం, జిల్లా టీచర్స్ గిల్డు అధ్యక్షులు ఎం. వి. కృష్ణారావు, వి. విష్ణువర్ధనరావు, ఇ. వెంకటేశ్వరరావు, కె.వి. ఎస్. నరసింహారావు, జాన్ కోటయ్య, ఎ. విసుదాసు, జి. ఆనందరావు, ఎ. వి. కృష్ణారావు, వై. నాగేశ్వరరావు సన్మానితుల గుణగణాలను ప్రశంసించారు. ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి శ్రీ ఎస్. జగన్మోహనరావు వందన సమర్పణంతో సభ సమాప్తమైనది.

వినుకొండ : మొన్న ఇక్కడి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శ్రీ టి. ఎస్. ఆర్. ఆంజనేయులు అధ్యక్షతన వినుకొండలోని ప్రభుత్వ డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసరు శ్రీ ఎం. విన్నయ్య తెనాలికి బదిలీ అయిన సందర్భంగా వీడ్కోలు సభ జరిగినది. పంచాయతీ ఎగ్జిక్యుటివ్ ఆఫీసరు శ్రీ జి. ఎస్. ఆర్. ఆంజనేయులు పద్మశ్రీ అనుముల వెంకటేశ్వర్లు, శ్రీ వి. శీతయ్య శ్రీ ఎ పున్నయ్యశాస్త్రి డాక్టరు విన్నయ్య సేవలను ప్రశంసించారు.

మొగల్తూరు: ఇక్కడకు దగ్గరలో వున్న ముత్యాలపల్లిలో ఇటీవల శ్రీ సత్యసాయిబాబా సందేశాన్ని గురించిన ప్రచారసభ జరిగింది. సభకు శ్రీ తిరుమాని సోమరాజు అధ్యక్షత వహించారు. శ్రీ ఏలేశ్వరపు గోపాలకృష్ణశాస్త్రి, శ్రీ కొల్లాటి పెద్దస్వామి ప్రభృతులు శ్రీ సాయితత్వ ప్రచారం ప్రాముఖ్యాన్ని వివరించారు. శ్రీ రెడ్డిశాత అభివందనలు తెలియచేశారు.

భద్రాచలం: మణుగూరు యువజన క్లబ్ వార్షికోత్సవం ఇటీవల జరిగినది. సభకు పంచాయతీ సర్పంచ్ శ్రీ బి. సూర్యనారాయణ అధ్యక్షతవహించారు. నూతన సంవత్సరానికి శ్రీ డి. నరసింహరాజు అధ్యక్షులు, శ్రీ డి. వీరయ్య ఉపాధ్యక్షులు, శ్రీ బి. పట్టాభిరామరాలు, కార్యదర్శి, శ్రీ జి. పరి అలిఖాన్ సహాయకార్యదర్శి, శ్రీ కె. సర్వయ్య కోశాధికారి, శ్రీ పి. రామయ్య వినోదాలశాఖ కార్యదర్శిగా ఎన్నికయారు.

ఖమ్మం: గాంధీజీ శత జయంత్యుత్సవాల సందర్భంగా ఇటీవల గార్లలోని ఖమ్మం జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ శాఖా గ్రంథాలయంలో శ్రీ ఎం. చెన్నమాదాచ్యులు అధ్యక్షతన జరిగిన సభలో గాంధీజీ సిద్ధాంతాల గురించి శ్రీయుతులు సిహెచ్. వి. గోపాలరావు, కె. కృష్ణమాచార్యులు జి. వెంకటప్పయ్య తదితరులు ఉపన్యసించారు.

గార్ల : పంచాయతీ సమావేశం ఇటీవల సర్పంచ్ శ్రీ జి. రామదాసు అధ్యక్షతన జరిగినది. అభివృద్ధి పనులకు రు. 12 వేలను మంజూరు చేశారు.

కొత్తగూడెం : ఖమ్మంజిల్లా రెవిన్యూ అధికారి శ్రీ కె. ఎస్. గౌడు కొత్తగూడెం సమితికి చెందిన గిరిజన గ్రామమైన గట్టుమళ్ళలో నిర్వహిస్తున్న సహాయ కార్యక్రమాల అమలుతీరును ఇటీవల పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న చెరువును, దాని నిర్మాణానికై తీసుకున్న చర్యలను పరిశీలించి అయిన తమ సంతృప్తిని వెల్లడించారు.

విశాఖపట్టణం బౌటర్ హార్బర్ నిర్మాణ పథకం

ఆమోదించాలని ప్రధానికి శ్రీ తెన్నేటి విశ్వనాథం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, అక్టోబరు 24— విశాఖపట్టణంలో 28 కోట్ల ఖర్చుతో నిర్మించనున్న బౌటర్ హార్బర్ నిర్మాణ పథకానికి ఆమోదించాలని కోరుతూ శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రధాన మంత్రికి ట్రాన్స్‌పోర్టు షిప్పింగ్ మంత్రి శ్రీ వి. కె. ఆర్. వి. రావులకు టెలిగ్రామ్ ఇచ్చారు.

బౌటర్ హార్బర్ నిర్మాణంపై నిపుణుల సంఘం సిఫార్సులను అధికారుల కమిటీ ఆమోదించిందని ఆయన వెల్లడించారు.

"డెపాగ్" పద్ధతి వరి మొక్కల పెంపకం

విశాఖపట్టణం, అక్టోబర్ 24— జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం సందర్భంగా ఇక్కడ "డెపాగ్" పద్ధతిపై వరిమొక్కల పెంపకం ప్రదర్శన జరిగింది

వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఎన్. వి. భాస్కరరావు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు శ్రీయుత కనకాచలంరావు, కె. అప్పారావు ఈ ప్రదర్శనం ఏర్పాటు చేశారు.

ఈ పద్ధతిలో రైతు 12 14 రోజులలో వరి మొక్కలు పెంచవచ్చునని వారు చెప్పారు. ఈ విధానంవల్ల విత్తనం నీటిలో 12 గంటలపాటువుండి మొలకెత్తి శక్తిని పొందినదగుతుందని వారు వివరించారు. శ్రీయుతులు గణపతిరాజు అచ్యుతరామరాజు, బి. సత్యనారాయణ, కె.ఎ. వి. భాస్కరరావులు పరిషత్ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

ఆకాశవాణి

శనివారంఅక్టోబర్ 26

విజయవాడ

357.1 మీ (8.40 కిలోసై)

ఉ॥6.00వందేమాతరం,ప్రసారవిశేషాలు 6.10 సుప్రభాతం 6.40 ఆంగ్లంలోవార్తలు, 6.45 సూక్తి ముక్తావళి, 6.50పొలంపనులు, 7.00 తెలుగులో వార్తలు, 7.30 పాలవెల్లి, 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికులకార్యక్రమం, 1.00 వాద్యబృందం, 1.30ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 కీర్తనలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 పంటసీమలు. 7.45 కనువిప్పు నాటిక 8.00కల్పలత-త్రోతలుకోరిన పాటలు, 8.30 రేడియో న్యూస్‌రీల్, 8.40 సుగంధసంగీత్, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీనుంచి రిలే, 9 30 అఖిలభారత సంగీత కార్యక్రమం, 11.00 ఆంగ్లంలో వార్తలు, 11.05 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (7.40 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం, మంగళధ్వని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సుప్రభాతం 7.00 తెలుగులో వార్తలు, 7.15 శ్రీ వేంకటేశ్వర గద్యం 7.30 లయ విన్యాసం, 7.45 పంక్తిరసం, 7.55 సూక్తి ముక్తావళి, 8.00 ఆంగ్లంలో వార్తలు. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులో వార్తలు, 2.00 చిత్రసీమ, 2.30 బాలానందం, సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్యప్రకటనలు, విరామ సంగీతం, 6.30 వ్యావసాయిక వివరాలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 పెద్దబాట, 7.30 చిత్రసీమ, 7.45కనువిప్పునాటిక, 8.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీ నుంచి రిలే, 9.30 అఖిల భారత సంగీత కార్యక్రమం, 11.00 ఆంగ్లంలో వార్తలు. 11.10 జనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

283 మీ (1060 కిలోసై)

మ॥ 2.00 చిత్రపటాసే, 2.10 ఉర్దూలో వార్తలు, 2.20 కన్నడ కార్యక్రమం. 2.45 మరాటీ కార్యక్రమం, సా॥ 8.30 రేడియో న్యూస్ రీల్. 8.50 నగరవాణి, 9.00 చిత్రపటాసే, 9.15 ఉర్దూలోవార్తలు, 9.30 ఉర్దూలో కార్యక్రమం. 10.30 జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాసు—ఎ

400.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00వందేమాతరం, మంగళగానం 6.30 నేటి కార్యక్రమవివరణ, 6.40 ఆంగ్లములో వార్తలు, 6.45 సంగీతామృతం, 9.00 మెల్లిశై, 10.15 వాద్య సంగీతం, 10.30 మధురగీతం, 10.55 ఆంగ్లంలో వార్తలు1.45 చిత్రగానం, 5.30 కార్మికుల కార్యక్రమం, 6.00 విరామసంగీతం, 6.15 కార్యక్రమ వివరణ, 6.30 రూపకం. 6.45 చిత్రగానం, 7.30 వ్యవసాయదారులకు, 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.30 సంగీత కార్యక్రమం 11.00 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు—బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6.57 వందేమాతరం, మంగళధ్వని 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత మంజరి, 7.30 మద్రాసు ఎ వలె, 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 మద్రాసు ఎ వలె, 6.30 రసమయి, 7 00 తెలుగులో వార్తలు7.15 పామాలై. 7.30 చిత్రగానం 8.30 రేడియో న్యూస్ రీల్, 8.40 వాద్య సంగీతం, 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.15 ఢిల్లీనుంచి రిలే, 11.00 ఆంగ్లంలో వార్తలు, 11.05 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

నల్లగొండ జిల్లాలో రిగ్గు సహాయంతో బావుల త్రవ్వకం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నల్లగొండ, అక్టోబరు 24— భారత టూరర్సు సర్వేశాఖ నల్లగొండజిల్లా చింతపల్లి దుర్భిక్ష ప్రాంతాలలో వినియోగించే నిమిత్తం సరఫరాచేసిన రిగ్గు విజయవంతంగా పనిచేసి మొదటి బావి త్రవ్వకం పూర్తి చేసినది.

త్రవ్వకం పూర్తి అయిన గొట్టపు బావిలో గంటకు 810 గ్యాలన్ల నీరు ఇవ్వగలదుగుతుందని సర్వేశాఖ అధికారి వెల్లడించారు.

బి.డి.ఓ. సయ్యద్ జవర్ హుస్సేన్ 42 గ్రామాలలో గొట్టపు బావులు త్రవ్వడం జరుగుతుందని ప్రకటించారు.

సూపర్ బజార్లు చేస్తున్న మేలు

విశాఖపట్టణంలో జిల్లా కలెక్టరు శ్రీ శివరాం ప్రశంస

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం అక్టోబర్ 24— సూపర్ బజార్ లాభదాయకంగా పనిచేయాలంటే అక్కడ నిత్యావసర వస్తువులన్నీ సరసమైన ధరలకు లభ్యమవుతూ వుండాలని జిల్లా కలెక్టర్ శ్రీ పి. ఎల్. శివరాం పేర్కొన్నారు

ఇక్కడి సూపర్‌బజార్ ప్రథమ వార్షికోత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ ప్రజలను ఎదుర్కొంటున్న అతిముఖ్య సమస్య పెరిగిపోతున్న ధరలని చెప్పారు. ఇది ప్రజలలో అసంతృప్తి పెరగడానికి కారణమవుతున్నదని ఆయన వివరించారు.

ఈ అసంతృప్తిని తొలగించడానికి సూపర్ బజార్ల స్థాపన ఒక మార్గమని, మొదట కొంత నష్టం వచ్చినప్పటికీ వాటిని ఆపివేయరాదని కలెక్టర్ సూచించారు.

సూపరుబజారు అధ్యక్షులు శ్రీ కందర్ల శ్రీరామమూర్తి ప్రసంగిస్తూ, సూపర్‌బజార్ ధరల పెరుగుదలను అరికట్టి, తన మొదటి లక్ష్యాన్ని సాధించినదని చెప్పారు.

పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. శరణ్య బహుమతి కూపన్లు తెరచి బహుమతులు పంచిపెట్టారు.

శ్రీయుతులు జి. పార్థసారథి ముస్తఫా హుస్సేన్, ఎన్. సర్వేశ్వరరావులు కూడా మాట్లాడారు.

శ్రీ కె. వెంకటేశ్వరరావు వందన సమర్పణ కావించారు.

పోర్టు ప్రాంతంలో మిని సూపర్ బజార్‌కు కలెక్టర్ ప్రారంభోత్సవం చేశారు.

సూపర్ బజార్‌లో సెంట్రల్ రెఫరీ కౌంటర్‌ను శ్రీ కె. శరణ్య ప్రారంభించారు.

పిచ్చాటూరుకు వీధిలైటు

బస్సుస్టాండుకు శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాళహస్తి, అక్టోబరు 24— చిత్తూరు జిల్లా సత్యవేడు తాలూకా పిచ్చాటూరులో వీధిలైట్లకు జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ టి. ఎన్. నాగిరెడ్డి అధ్యక్షతన పార్లమెంటు సభ్యులు శ్రీ సి. దాస్ ప్రారంభోత్సవం చేశారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ ఎస్. పి. వంగ్రలాయనాయుడు పంచాయతీ బస్సుస్టాండుకు శంకుస్థాపన చేశారు.

శ్రీ కె. దంగారెడ్డి ఆహ్వానితులకు స్వాగతం పలికారు. శ్రీ నాగిరెడ్డి మాట్లాడుతూ పంచాయతీ అధ్యక్షుని కృషిని ప్రశంసించారు.

శ్రీ ఇ. వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ పిచ్చాటూరులో పెద్దిరిజర్వాయరు వున్నదని, దీని అభివృద్ధి ఎంతేని అవసరమని అన్నారు.

శ్రీ కె గోపాలనాయుడు, కాసనసభ్యులు శ్రీ భాస్కరరెడ్డి కూడా సభలో మాట్లాడిన పిదప శ్రీ పటేశ్వర బలరాజు వందన సమర్పణం చేశారు.

పంచాయతీ అధ్యక్షులు శ్రీ టి. సుబ్రహ్మణ్యం రెడ్డి అతిథులకు విందు చేశారు.

పరుచూరు సమితిలో చౌక బియ్యం డిపోలు

పది గ్రామాలలో ప్రారంభం

పరుచూరు, అక్టోబరు 24— అనావృష్టి ఫలితంగా దుర్భిక్షానికి గురయిన గుంటూరు జిల్లా దాచట్ల తాలూకా పరుచూరు పంచాయతీ సమితి ప్రాంతంలో ప్రజల అందోళన ఫలితంగా గుంటూరుజిల్లా కలెక్టరు ఉత్తర్వుల ననుసరించి ఈ కింది గ్రామాలలో దాచట్ల తాలూకా తహశీలుదారు మొన్న చౌక బియ్యం డిపోలను ప్రారంభించారు:

పరుచూరు, ఇంకొల్లు, దగ్గుపాడు, నూతంపాడు, జాగర్లమూడి, చెరుకూరు, పాలపర్రు, తిమ్మరాజుపాలెం, బోడవాడ, ఉప్పుటూరు.

ఈ చౌక డిపోలలో కిలో బియ్యం 02 పైసలకు అమ్ముతున్నారని పరుచూరు పంచాయతీ సర్పంచ్ శ్రీ టి వెంకటేశ్వర్లు తెలియజేశారు.

నెల్లూరులో గోసంవర్ధక వారోత్సవం

నెల్లూరు, అక్టోబరు 24— గోసంవర్ధక వారోత్సవం సందర్భంగా ఇక్కడి ప్రభుత్వ పశువుల ఆసుపత్రిలో సంకటహరి, ఒంగోలు జాతి అవుదూడలు, సంకర, ముర్రా జాతి గేదెదూడల ప్రదర్శనం జరిగినది.

జీవవాక్యం

కృష్ణా పశ్చిమడెల్టా కాల్వలు

రెండవ పంటకు నీరు ఇచ్చే తరుణం వచ్చినది. పంటకాల్వలకు మరమ్మతులు లేక చాలా ధానికి సక్రమంగా నీరు అందక అధికోత్పత్తికి ఎంతో ఆటంకం, రైతులకు నష్టం కలిగినది.

ఈ సంవత్సరం తొలకరి వర్షాలు లేని గడ్డురోజులలో కృష్ణానది ఎత్తిపు డెల్టాలోని తూర్పు, పడమటి ప్రాంతాలు విడాంపట్టణం నావికాయాన కాల్వల చివర ప్రాంతాలకు మాత్రమేకాక, కాల్వల పొడవునా నీరందలేదు. దుగ్గిరాలవద్ద నీటిని పుక్కలంగా వదలుతున్నప్పటికీ, కాల్వల చివరకు నీరు వెళ్ళలేదు. దీన్నిబట్టి కాల్వలు ఎంతగా పూడిపోయాయో అర్థమవుతున్నది.

గత ఆరు సంవత్సరాలుగా మేము ఇటు పంటిదాదా లేవుమని పి.డబ్ల్యు. డి. అధికారులకు తగిన సూచనలు ఇస్తున్నప్పటికి, మా మొర ఎవ్వరు వినలేదు.

ఈ సంవత్సరం తెనాలి, ఇంటూరు మధ్య విడాంపట్టణం నావికాయానకాల్వ నుంచి పడమటి కాల్వకు వాలుగుండోట గండ్లు కొట్టి నీరందించారు. ఈ పరిస్థితులను గుంటూరుజిల్లాకలెక్టరు, సూపరింటెండెంటు ఇంజనీరు, రాష్ట్ర నీటి పారుదల శాఖమంత్రి శ్రీ కోటిసిద్దారెడ్డిస్వయంగా తెలుసుకొన్నారు. ఈ సంవత్సరం ఈ మూడు కాల్వలను తగినంతగా మరమ్మతులు చేయిస్తామన్నారు.

పడమటి ప్రక్క కాల్వకు ఇంటూరు లాకు వద్ద నుంచి పిట్టలవారిపాలెం, కోరంగుల మధ్య తగిన నీటిమట్టం లేని విషయం స్వయంగా సూపరింటెండెంటు చూశారు.

ఈ సంవత్సరం ఈ మూడు కాల్వలకు రెండవ పంటకు నీరు మానుకొని తగిన మరమ్మతులు చేయించడం మంచిది. దుగ్గిరాల-తెనాలి మధ్య వున్న ఇటుక బట్టీలను తీసివేయించాలి. కాల్వల ప్రక్కల వున్న ఆక్రమణలను తొలగించాలి.

కాల్వలను వెడల్పుగా, లోతుగా త్రవ్వించాలి. కాల్వ గట్టులను పటిష్టంగా చేయించాలి. మార్పి నాటికి నీరు ఆపుచేయించి, ప్రత్యేక బాగుసేతలను చేపట్టాలి.

కృష్ణానది పశ్చిమ డెల్టాను మూడు జోన్‌లుగా చేసి రెండు జోన్‌లకు దాన్యాన్ని మూడవ జోన్‌ను మరమ్మతులకు వదలి వేయమన్నారు. ఈ విధానం ఎన్నో అరిష్టాలను మాపుచేయగలదు.

విడాంపట్టణం నావికాయాన కాల్వతూర్పు, పడమటి కాల్వలను ఒక జోన్ కిందతీసుకొన్నారు. ఈ జోన్‌ను ఈ సంవత్సరం మరమ్మతులకు వదలిపెట్టి మిగిలి రెండు జోన్‌లు అయిన రేవల్ల బ్యాంకి కాల్వ, చేబ్ర

3 వ వారం * విజయవాడ — శ్రీనివాస్

2 వ వారం

పాలకొలు - గజలక్ష్మి

విడుదల ఖరారు

రామరాజ్

కలర్ మరియు కలర్

నేటి నుండి ఉదయం ఆటతో
విశాఖపటణం — సరస్వతి
గుంటూరు — శ్రీనివాస

ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక చదవండి.

అధికాహారోత్పత్తి చేయగోరేవారు ఉత్తమమైన



డీజిల్ ఇంజనులను కోరుకుంటారు.

TAGA VI ఆమోదం పొందబడినది

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
అసోసియేటెడ్ ట్రేడ్స్,
(దక్కన్)
'కెయిజి మాన్షన్'
8570/2 రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్-3
పోస్టు బాక్సు నెం: 1620.

5 H P. 1500 RPM

తలనొప్పా?
పోగొట్టుటకు ఒకే ఒక
సారిడన్
'రోష్'
చాలును

అది మిమ్మలిని నవోత్సాహముతో వుంచుతుంది!

అదే సారిడన్ యొక్క ప్రత్యేకత

నొప్పికి మీరు వేసుకోవలసినది సారిడన్ నొప్పిని త్వరలో పోగొట్టుటకు సారిడన్ వలె యితర మార్గాలు వుండవచ్చు కాని నొప్పితోపాటు కలిగే నరముల ఒత్తిడిని కూడ పోగొట్టి హాయి నవోత్సాహములను కలిగించుటకై ఒక ప్రత్యేక ఫార్ములా ప్రకారము తయారు చేయబడినది ఒక్క సారిడన్ మాత్రమే అందువలన ఒకే ఒక సారిడన్‌తో నొప్పి మటుమాయమై మీరు నగ్గా ఆలోచించగలుగుతారు మీకు పనియందు ఆసక్తి కలుగుతుంది మీరు మళ్ళీ చిరునవ్వుతో వుండగలుగుతారు! అంతేకాదు సారిడన్ యిచ్చే నివారణ స్థిరమైనది, సారిడన్‌ను ఎల్లప్పుడు మీ దగ్గర సిద్ధంగా వుంచుకోండి!

సారిడన్ వేసుకోండి

పంటినొప్పి, ఒంటినొప్పి, జలుబునొప్పి, వీటికి కూడ సారిడన్ దివ్యమైనది. పిల్లలకు ¼ నుండి ½ బిళ్ల వరకు మాత్రమే చాలును.

'రోష్' తయారు ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్

Printed and Published by K. L. N. Prasad
Andhra Printers Ltd, Vijayawad-2.
Editor: Narla Venkateswara Rao.

హైదరాబాద్‌లో గాంధీ తత్వంపై గోష్ఠికి ప్రారంభోత్సవం చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి

కేరళలో ఆందోళనపట్ల కేంద్ర ప్రభుత్వం వైఖరి

నంబూద్రిపాద్ ప్రభుత్వం కవ్వింపుచర్యలకు దిగితే ప్రతీకారం తప్పదని భావన

న్యూఢిల్లీ, అక్టోబర్ 24—

కేంద్ర వ్యతిరేక ఆందోళన సందర్భంగా కేరళలో ఉత్పన్నమైన పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం కడు జాగరూకతతో గమనిస్తున్నది

విన్న ఒక రోజుపాటు జరిగిన ఆందోళనలో మార్క్సిస్టు కమ్యూనిస్టులు ఒక్కరే పాల్గొన్నవంటి వచ్చిన వివరం గమనార్హం ఇతర పెద్ద పార్టీలలో ఎవరు ఈ ఆందోళనలో పాల్గొన లేదు

రాష్ట్ర పరిపాలనను స్వాధీనం చేసుకొనడానికి తొందర పడకుండా రాష్ట్రంలోని పరిణామాలను గమనించడం కేంద్ర ప్రభుత్వం కొనసాగించగలదని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

అయితే, నంబూద్రిపాద్ ప్రభుత్వం తీవ్రంగా కవ్వింపు చర్యకు సిద్ధపడితే, కేంద్రం చూస్తూ ఊరుకొనజాలదని అవర్గాలు తెలియజేశాయి.

గత వారంలో జరిగిన కేంద్ర మంత్రి వర్గ అంతరంగిక వ్యవహారాల కమిటీ సమావేశంలో కేరళలో పరిస్థితిని గురించి సమీక్షించారు.

వరకట్నాలమీద మోజు

విజయవాడ, అక్టోబరు 24— శ్రీలు మన సత్వాన్ని మార్చుకొని పట్టుబట్టల మీద, నగలమీద వ్యామోహాన్ని తగ్గించుకొనవలెనని, అప్పుడే వరకట్నాల మీద మోజు తగ్గగలదని చతుర్థ ఆంధ్రప్రదేశ్ వరకట్న నిషేధ ప్రచార సభకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ చెన్నుబొట్ల భానుమూర్తి ఉద్ఘాటించారు.

సమావేశానికి శ్రీ కంచికామకోటి పీఠాధిపతులు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు కొల్లిపాక ఆదినారాయణ శర్మ, దువ్వూరి విల్లణశాస్త్రి, చర్ల జనార్దన స్వామి ప్రసంగించారు

సభలో శ్రీ బందా కనకలింగేశ్వరరావు ఒక సూచన చేస్తూ, వరకట్నాలు విరాకరించెడి యువకులు తమ పేర్లను ఆలిఇండియా రేడియో వారికి తెలియపరచినచో రేడియో ద్వారా ప్రకటింపబడగలవని అన్నారు.

శ్రీ లింగాల సూర్యనారాయణ వందన సమర్పణ చేశారు.

కంచికచర్ల హత్యకేసులో ముగ్గురి అరెస్టు

నందిగామ, అక్టోబరు 24 — ఈ నెల రెండవ తేదీన కంచికచర్లలో శ్రీ కట్టా చినరామయ్య హత్యకేసులో ఇప్పటికి ముగ్గురు ముద్దాయిలను అరెస్టుచేశారు.

మూడవ ముద్దాయి యూదాల పెద అక్కయ్య 20 వ తేదీన జమ్మవరం సమీపాన ఉండగా నందిగామ పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎ. ఎస్. ఉడ్ పర్యవేక్షణ కింద కంచికచెర్ల సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ హిమామ్ అరెస్టుచేశారు.

ఈ హత్యానేరంలో మిగిలిన అరుగురికై పోలీసులు గాలిస్తున్నట్టు తెలుస్తున్నది.

పొందుగలలో పుష్కర స్నానాలు

పొందుగల, అక్టోబరు 24 — గుంటూరు జిల్లా ఏడుగురాళ్ళపంచాయతీసమితి కిచెందిన పొందుగలదగ్గర పుష్కర స్నానాలకొరకు ప్రత్యేకమైన స్నాన ఘట్టాలను ఏర్పాటు చేశారు. వెయ్యిమంది యాత్రికులు బసచేయడానికి సరిపోయే వందిళ్ళను వేశారు. అరుగదులతో పవిత్ర సౌకర్యం కల్పించారు.

నరసరావుపేట రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ టి. జె పాల్మన్ పర్యవేక్షణ కింద ఏడుగురాళ్ళ పంచాయతీ సమితివారు, పొందుగల పంచాయతీ సర్పంచ్ శ్రీ గరిజె సత్యనారాయణ సహకారంతో ఈ ఏర్పాట్లు నిష్ఠతో చేశారు.

ఒరిస్సాముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి నోటీసులు

జనకాంగ్రెసు నాయకుడు హరేకృష్ణ మెహతాబ్ చర్య

కటక్, అక్టోబర్ 24 — జస్టిస్ మథోల్కర్ దర్యాప్తు నివేదికకు సంబంధించి ఈ నెల తొమ్మిదవతేదీన రాష్ట్రప్రభుత్వం జారీచేసిన పత్రికా ప్రకటనను వెంటనే ఉపసంహరించుకొనవలసిందిగా కోరుతూ జనకాంగ్రెసు నాయకుడు డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ నిన్న ఒరిస్సా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్‌కు నోటీసులు పంపారు. ఆ నివేదిక ఆధారంగా ఎట్టి దర్యాప్తైనా కొనవలదని కూడా ఆయన కోరారు.

జస్టిస్ మథోల్కర్ నియామకం సక్రమంకాదని, ఆయన సమర్పించిన దర్యాప్తు నివేదిక అసత్యాలతో కూడివున్నదని డాక్టర్ మెహతాబ్ ఆరోపించారు.

జస్టిస్ మథోల్కర్ నియామకంలో బాంధిత్యాన్ని సవాల్ చేస్తూ ముఖ్యమంత్రి, ఒరిస్సా ప్రభుత్వం, జస్టిస్ మదోల్కర్ లపై డాక్టర్ మెహతాబ్ నిన్న ఒరిస్సా హైకోర్టులో ఒక రిట్‌పిటిషన్ దాఖలు చేశారు.

కెనడాలో శ్రీ నీలం సంజీవరెడ్డి

అట్టావా, అక్టోబరు 24— కెనడా కామన్సు సభ స్పీకర్ అతిథిగా కెనడా వచ్చిన లోకసభ స్పీకర్ శ్రీ ఎన్. సంజీవరెడ్డి నిన్న కెనడా పార్లమెంట్ సందర్శించారు. శ్రీ సంజీవరెడ్డి గౌరవార్థం కెనడా కామన్సు సభ స్పీకరు విందు ఏర్పాటు చేశారు.

శ్రీ సంజీవరెడ్డి ఈ వరకే కెనడా ప్రధానిని, గవర్నర్ జనరల్‌ను కలుసుకున్నారు.

జీవనోపాధిలేని స్వాతంత్ర్య యోధులకు నెలకు యాభై రూపాయల చొప్పున మంజూరుచేసే పెన్షన్ సౌకర్యాన్ని మాజీ ఐ.ఎన్.ఏ. సిబ్బందికి విస్తరింపజేయడానికి మద్రాసు ప్రభుత్వం నిశ్చయించింది.

విపణివీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, అక్టోబరు 24—

వెండి 1 కిలోగ్రాము	560.00
10 గ్రాములు	5.65

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో	400.00
పాలకొల్లులో	390.00
అమలాపురంలో	380.00

ధాన్యం (కొత్తవి)

అక్కుల్లు 100 కి.గ్రా.	51.00
నెంబర్లు	—

బియ్యం (కొత్తవి)

అక్కుల్లు	106.00
నెంబర్లు	118.00

ఆపరాలు

కందులు	114.00
మినుములు	120.00
పెసలు	108.00
శనగలు	95.00
పేరుశనగ కూడె	870.20

విశాఖపట్నం జిల్లాలో అగ్ని ప్రమాదం

183 ఇళ్ళు పరశురామప్రీతి

హైదరాబాద్, అక్టోబర్ 24 — విశాఖపట్నంజిల్లా వెంకటేశ్వరి మెట్టలో దీపావళి మందుగుండు సామగ్రి ప్రేలిపోవడం మూలంగా 14మంది పోలీసు జవాన్లుఇళ్ళతో సహా మొత్తం 183 ఇళ్ళు గత సోమవారం నాడు పరశురామప్రీతి అయ్యాయి

సుమారు 41 వేల రూపాయల విలువగల ఆస్తినష్టమైనట్టుందని విన్న ఇక్కడకు అందిన అధికార సమాచారంబట్టి తెలుస్తున్నది.

నిజామాబాద్

నిజామాబాద్, అక్టోబర్ 24—నిజామాబాద్‌లోని కోలిగళ్ళలో సోమవారంనాడు సంభవించిన అగ్ని ప్రమాదంలో ఆరు ఎకరాల చెరకు, పెక్కు గడ్డివాములు దగ్ధమైనాయి. దాదాపు ఎనిమిది వేల రూపాయల ఆస్తి నష్టమైనదని అందినా. దీపావళి సందర్భంగా కాల్చిన మందుగుండు సామాను ఈ ప్రమాదానికి కారణం.

కదిరి సమీపంలో పోలీసులపై దాడి

ఆత్మరక్షణకై జరిపిన కాల్పులలో ఒకరి మృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 24— అనంతపురంజిల్లా కదిరిలో శవాన్ని అస్పత్రికి తీసుకుపోతున్న పోలీసు జవాన్ ఆత్మరక్షణ కోసం కాల్పులు జరపగా ఒక వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు.

ఆ శవాన్ని అస్పత్రికి తీసుకుపోతుండగా కొంతమంది దారికాచి, ఆ శవాన్ని ఎత్తుకుపోవడానికి ప్రయత్నించగా, కాపలాగావున్న పోలీసులు ఆ గుంపుపై కాల్పులు జరిపారు. ఈ సంఘటన గత సోమవారంనాడు జరిగింది.

కదిరి సమీపంలోని ఒక గ్రామంలో గత ఆదివారంనాడు చంపివేయబడిన శ్రీ ఎద్దుల కొండయ్య అనే అతని శవాన్ని ఎడ్ల బండిలో కదిరికి తీసుకొస్తూ వుండగా ఈ సంఘటన జరిగింది. ఇద్దరు సాయుధ పోలీసులు ఆ బండికి కాపలావున్నారు.

దారికాచి, దాడిచేసినవారిలో నలుగురు హత్యకేసులో ముద్దాయిలుగా వున్నారు. ఆ శవాన్ని ఎత్తుకుపోవడానికి వారు రాళ్ళతోను, కర్రలతోను బండిపై దాడిచేశారు.

పోలీసు జవాను మొదటగా రెండు ఖాళీ టూటాలు ప్రేల్చారు, కాని లాభం లేకపోయింది, ఆ గుంపు మరింత దౌర్జన్యానికి పూనుకోవడంతో పోలీసు జవాను టూటా కాల్చడంతో రమణ అనే అతను అక్కడికక్కడే చనిపోయాడు. మిగిలిన వారు పారిపోయినట్టు ఇక్కడకు అందిన అధికార సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

విజయవాడలో ఆంధ్ర ప్రదేశ్ సెక్యులరిస్టుల మహాసభ

విజయవాడ, అక్టోబరు 24— ఆంధ్రప్రదేశ్ సెక్యులరిస్టుల మహాసభ 27 వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు ఇక్కడ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో జరుగుతుంది. శాసనసభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షత వహిస్తారు. బొంబాయి హైకోర్టు న్యాయమూర్తి శ్రీ వి. ఎం. తార్కుండే సభను ప్రారంభిస్తారు. శ్రీ గోపరాజు రామచంద్రరావు, రాష్ట్రసభ్యులు "ఆంధ్రజ్యోతి" సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు, శ్రీ కాటగడ్డ రాజగోపాలరావు సభలో ఉపన్యసిస్తారు.

శ్రీయుతులు గొర్రెపాటి వెంకట సుబ్బయ్య, లవణం, పల్లపోలు సాంబయ్య, ఎం. వి. రామమూర్తితో ఏర్పడిన సౌరాష్ట్ర సంఘం వారు ఆంధ్రప్రదేశ్‌లో తొలినారిగా ఈ సెక్యులరిస్టుల మహాసభను నిర్వహిస్తున్నారు.

(ప్రతినిధి రుసుం రూపాయి

హైదరాబాద్, అక్టోబర్ 24— రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎ అయ్యంగార్ మద్రాసు, కలకత్తా, బంగళూరులలో పర్యటించే విమిత్తం నిన్న ఇక్కడ నుంచి బయలుదేరి వెళ్ళారు.

కలకత్తాలో శ్రీ అయ్యంగార్ కలకత్తా రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ ఏర్పాటే తీరు గురించి ప్రత్యేక అధ్యయనం కావిస్తారు.

ఒలింపిక్స్ పతకాలు

మెక్సికో, అక్టోబర్ 24— ఇక్కడ జరుగుతున్న 19 వ ఒలింపిక్ క్రీడోత్సవాలలో ఇప్పటివరకు వివిధ దేశాలకు లభించిన స్వర్ణ, రజత, కాంస్య పతకాల వివరాలివి:

దేశం	స్వ	ర	కా	మొత్తం
అమెరికా	35	22	24	81
రష్యా	15	18	16	49
ఫ్రాన్స్	7	1	4	12
బ్రిటన్	4	4	3	11
హంగరీ	4	6	9	19
రుమేనియా	3	3	.	6
జపాన్	4	2	1	7
ఇరాన్	2	1	2	5
కీన్యా	3	4	1	8
ఇథియోపియా	1	1	.	2
జమైకా	.	1	.	1
మెక్సికో	1	2	.	3
టునీషియా	1	.	1	2
ఆస్ట్రియా	.	2	1	2
పోలెండు	4	1	7	12
హాలెండు	2	3	1	6
ఆస్ట్రేలియా	4	6	4	14
పశ్చిమ జర్మనీ	3	7	7	17
స్వీడన్	2	1	2	[illegible]
ఇటలీ	2	4	8	14
చెకోస్లావాకియా	4	1	1	6
తూర్పు జర్మనీ	5	4	5	14
నెదర్లాండ్సు	2	3	1	6
బ్రెజిల్	.	1	1	2
ఫిన్లాండు	1	1	.	2
డెన్మార్కు	1	4	2	7
నార్వే	.	1	.	1
అర్జెంటీనా	.	.	1	1
తైవాన్	.	.	1	1
బెల్జియం	.	1	1	2
టర్కీ	2	.	.	2
న్యూజిలాండ్	1	.	2	3
క్యూబా	.	2	.	2
స్విట్జర్లాండ్	.	1	2	[illegible]
మంగోలియా	.	1	3	4
బల్గేరియా	.	3	1	4
కెనడా	.	2	.	2

ఒలింపిక్ హాకీ మ్యాచ్‌లో న్యూజిలాండ్ ఓటమి

3-1 స్కోరుతో నెదర్లాండ్స్ విజయం

మెక్సికోసిటీ, అక్టోబర్ 24—

ఇక్కడ నిన్న జరిగిన ఒలింపిక్ హాకీ టోర్నమెంట్‌లో నెదర్లాండ్స్ 3-1 స్కోరుతో న్యూజిలాండ్‌పై ఘన విజయాన్ని సాధించింది.

ఒలింపిక్ హాకీలో అయిదు నుంచి ఎనిమిది స్థానాలకు నెదర్లాండ్స్, న్యూజిలాండ్ పోటీ చేశాయి ఇరు జట్టులు ఆట మొదటి సగంలో ఎట్టి స్కోరు లేదు.

నిన్న స్పెయిన్ జట్టు కూడా ఇదే గ్రూపులో కీన్యాపై పోటీలో పాల్గొన్నది. ఈ పోటీలో విజేతలైన జట్టు అయిదు అరు స్థానాలను నిర్ణయించడానికి హాలెండ్‌పై ఆడుతుంది.

ఓడిపోయిన జట్టు నేడు ఎనిమిదవ స్థానానికి న్యూజిలాండ్‌పై ఆడుతుంది.

తొమ్మిది, ఎదో స్థానాలకు జరిగిన మ్యాచ్‌లో బెల్జియం జట్టు 3.0 స్కోరుతో ఫ్రాన్సును ఓడించడం జరిగింది.

ఆట సగం ముగిసేసరికి బెల్జియం, ఫ్రాన్సు జట్టులు ఒక్క గోలును కూడా స్కోరుచేయ దు

అర్జెంటీనాను 2.0 స్కోరుతో ఓడించిన జపాన్ 13 వ స్థానాన్ని కైవసం చేసుకొన్నది.

రోమ్‌లో కాంస్య పతకం విజేతలైన స్పెయిన్ జట్టు 2-1 స్కోరుతో కీన్యాను ఓడించి అయిదవ స్థానం కోసం హాలెండ్‌పై పోటీలో పాల్గొనడానికి అర్హత సంపాదించుకొన్నది.

ఏడవ స్థానం కోసం కీన్యా న్యూజిలాండ్‌పై ఆడగలదు.

జపాన్ హాకీ జట్టు మేనేజర్ సస్పెక్షన్

ఒలింపిక్ అధికారులచే పునఃపరిశీలన

మెక్సికోసిటీ, అక్టోబర్ 24—ఒలింపిక్ చరిత్రలో మునెన్నడూ లేనివిధంగా జపాన్ హాకీజట్టు మైదానం నుంచి వాకౌట్ చేసిన పరిణామం. జట్టు మేనేజర్ హిడియో ఇచికావాపై విధించిన సస్పెక్షన్ ఉత్తర్వును పునఃపరిశీలించాలని ఒలింపిక్ అధికారులు యోచిస్తున్నారు.

నిన్న ఇక్కడ జరిగిన అంతర్జాతీయ హాకీ సమాఖ్య రహస్య సమావేశంలో పాకిస్తాన్ ప్రతినిధి ఎ ఐ ఎస్. ద్వారా మాట్లాడుతూ, జపాన్ హాకీ ఫెడరేషన్ తిరిగి శ్రీ ఇచికావాను జట్టు మేనేజర్‌గా నియమించేటట్టు తాము ప్రయత్నం చేయగలమని చెప్పారు.

ఇండియాపై జరిగిన మ్యాచ్‌లో మైదానం నుంచి వాకౌట్ చేయడానికి జట్టు క్రీడాకారులను అనుమతించిన కారణంగా హాకీతో తిరిగి ఎట్టి సంబంధాలు లేకుండా జట్టు మేనేజర్‌పై జపాన్ అధికారులు విధించినట్టు తెలుస్తున్నది

ఇండియాకు పెనాల్టీ స్ట్రోకును ఇస్తూ బ్రిటిష్ అంపైర్ గైకొన్న నిర్ణయానికి నిరసనగా జపాన్ జట్టు వాకౌట్ చేసింది తిరిగి ఆటలో చేరడానికి నిరాకరించారు. దానితో 5-0 స్కోరుతో ఇండియా గెలుపొందినట్టు ఒలింపిక్ అధికారులు ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే

వాలీబాల్ మ్యాచ్‌లో మెక్సికోపై రష్యా ఘన విజయం

మెక్సికోసిటీ, అక్టోబర్ 24— నిన్న ఇక్కడ జరిగిన మెక్సికో ఒలింపిక్ వాలీబాల్ మ్యాచ్‌లో సోవియెట్ యూనియన్ 5-15, 8-15, 15-11, 5-15 స్కోరుతో మెక్సికో జట్టుపై ఘనవిజయం సాధించింది.

మరొక మ్యాచ్‌లో తూర్పు జర్మనీ 15-13, 15-7, 14-16, 15-12 స్కోరుతో బ్రెజిల్‌ను ఓడించింది.

జిమ్నాస్టిక్స్‌లో చెకోస్లావాకియా మహిళకు స్వర్ణ పతకం

నిన్న ఇక్కడ జరిగిన ఒలింపిక్ మహిళల వ్యక్తిగత జిమ్నాస్టిక్స్‌పోటీలో చెకోస్లావాకియాకు చెందిన వేరాకాస్లావస్కా స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకొనడం జరిగింది. రజత, కాంస్య పతకాలు సోవియెట్ యూనియన్ కైదక్కాయి

ఒలింపిక్ రోడ్డురేస్ సైక్లింగ్‌లో స్వర్ణ పతకం ఇటలీకి. రజతపతకం డెన్మార్కుకు కాంస్య పతకం స్వీడన్‌కు లభించాయి

ఒలింపిక్ గ్రీకో-రోమన్ స్టయిల్ రెజ్లింగ్ టోర్నమెంటు మొదటి రౌండులో ఇండియాకు చెందిన సైపెయిల్ సుదీర్ కుమార్, మొరాకోకు చెందిన ఎం. కార్మోస్‌లు సమాన స్థాయిలో వున్నారు. ఇద్దరు రెండేసి పాయింట్లను సాధించారు.

అత్యంత వేగంగా విసలును కాల్చే షూటింగ్ పోటీలో హోలెండ్‌కు చెందిన జొనెఫ్ జపెడ్‌స్కీ స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నారు.

రజత పతకం రుమేనియాకు లభించింది.

హైదరాబాద్‌లో అంతర్ రైల్వే క్రీడోత్సవాలు

28 న ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 24 — వచ్చే వారంఇక్కడ ప్రారంభంకానున్న అంతర్ రైల్వే అటల పోటీల సందర్భంలో కొందరు ఒలింపిక్ క్రీడాకారులతోసహా పలువురు ప్రసిద్ధ జాతీయ క్రీడాకారుల ప్రతిభా విశేషాలను ప్రత్యక్షంగా తిలకించే అపూర్వావకాశం జంటనగరాల ప్రజలకుకలుగుతుంది

సికిందరాబాద్‌లోని రైల్వే క్రికెటింగ్ గ్రౌండ్ మైదానంలో ఈ నెల 28 వ తేదీ మధ్యాహ్నం క్రీడాకారుల విన్యాసంతో ఈ ఉత్సవాలు ప్రారంభమౌతాయి సాయంత్రం దక్షిణ మధ్య రైల్వే, ఉత్తర రైల్వే జట్ల మధ్య ఫుట్‌బాల్ పోటీ జరుగుతుంది.

నవంబర్ ఆరవ తేదీ వరకు కొనసాగనున్న ఈ అటల పోటీలలో దేశంలోని 14 రైల్వే జట్లలో పదకొండు పాల్గొంటాయి ఈ జట్లలో ఇంతకుముందు ఒలింపిక్ గేమ్సులో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన వారు, అఖిల భారత క్రీడాకారులుగా పేరు ప్రఖ్యాతులు గడించినవారు, పెక్కుమంది పున్నారని దక్షిణ మధ్య రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, రైల్వే ఆర్థిక సలహాదారు శ్రీ ఎం, ఏ. అషాప్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

సుమారు పదివేల మంది ప్రేక్షకులు హాజరుకావడానికి వీలుగా క్రీడా మైదానాన్ని ఏర్పాటుచేశారు. ప్రేక్షకుల సౌకర్యార్థం ప్రత్యేకపు బస్సులు నగరంలోని వివిధ ప్రాంతాలనుంచి సికిందరాబాద్ ఆట స్థలానికి నడిపే ఏర్పాటు కూడా చేశారు. ఈ ఆటలు సంపన్నంకావడానికి నామమాత్రమైన ప్రవేశపు రుసుంకూడా వుంటుంది.